ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -267 పేజీలు - 08 వెల - 04/-

శుక్రవారం 1 ఆగస్టు 2025



## 2న అన్నదాత సుఖీభవకు శ్రీకారం

### ప్రకాశం జిల్లా దర్శిలో ప్రారంభించనున్న సిఎం -అధికారులతో సమీక్షించన చంద్రబాబు

అమరావతి,**జూలై 31ఆంధ్ర ప్రగతి**
రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన హామీ మేరకు 'అన్నదాత సుఖీభవ' పథకం అమలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందడుగు వేసింది. ఈ నేపథ్యంలోనే గురువారం నాడు అన్నదాత సుఖీభవ పథకం అమలుపై సంబంధిత అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ఆగస్టు 2వ తేదీన 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధం అవుతుంది. ఆగస్టు 2న ప్రకాశం జిల్లా దర్శిలో 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు. మిగతాది 2లో...

## ప్రశ్నించేవారి గొంతు నొక్కేస్తున్నారు



- రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఎమర్జెన్సీ పరిస్థితులు
- పర్యటన కోసం ఆంక్షలు విధించడం విడ్డూరం
- పరామర్శించ డానికి వస్తే తప్పేంటి
- ప్రతిపక్ష నేతను చూస్తే బాబుకు భయమెందుకు
- జైలులో మాజీమంత్రి కాకాణికి పరామర్శ
- మాజీ ఎమ్మెల్యే ప్రసన్న నివాసంలో భేటీ
- మీడియాతో కూటమి ప్రభుత్వంపై జగన్ విమర్శలు

నెల్లూరు,**జూలై 31ఆంధ్ర ప్రగతి**
రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఇవాళ రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులు కనిపిస్తున్నాయని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. తన పార్టీ వాళ్లను పరామర్శించ డానికి వస్తే తప్పేంటని.. పర్యటన కోసం ఆంక్షలు విధించడం విడ్డూరంగా ఉందని అన్నారు. నెల్లూరులో ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడారు.. రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఇవాళ రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులు తలపిస్తున్నాయని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మిగతాది 2లో...

## రూ.45 వేల కోట్ల పెట్టుబడులు


### సింగపూర్ పర్యటన గ్రాండ్ సక్సెస్ : మంత్రి నారా లోకేశ్



- సింగపూర్ పర్యటన నుంచి తిరిగొచ్చిన ఏపీ మంత్రి నారా లోకేశ్
- రూ.45 వేల కోట్ల విలువైన పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయని వెల్లడి
- కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతులు ఉన్నాయా?...
- అయినా మేం అడ్డుపడలేదే!: మంత్రి నారా లోకేశ్
- కాళేశ్వరం అనుమతి గురించి ప్రశ్నించిన లోకేశ్
- తాము మిగులు జలాలనే ఉపయోగించుకుంటామని స్పష్టీకరణ
- తెలంగాణ ప్రయోజనాలకు టీడీపీ ఎప్పుడూ అడ్డుపడదని ఉద్ఘాటన
- ఆ పెట్టెల లెక్క జగన్ కే బాగా తెలుసు!... లిక్కర్ స్కాంపై నారా లోకేశ్
- హైదరాబాదులో నగదు పట్టుబడడంపై స్పందన
- ఎంత మొత్తం చేతులు మారిందో తెలుసుకోవాలంటే జగన్‌ను అడగాలి

**జూలై 31ఆంధ్ర ప్రగతి**
సింగపూర్ పర్యటన అనంతరం రాష్ట్రానికి తిరిగి వచ్చిన ఆంధ్రప్రదేశ్ ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి నారా లోకేశ్ గురువారం నాడు రాష్ట్ర సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ తమ సింగపూర్ పర్యటన అత్యంత విజయవంతమైందని ప్రకటించారు. మొత్తం రూ.45 వేల కోట్ల విలువైన పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయని ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేయడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నారని, అందులో భాగంగానే ఈ ప్రత్యేక పర్యటన జరిగిందని లోకేశ్ వివరించారు. ఈ పర్యటనలో తమ విధానం గురించి మాట్లాడుతూ, "మేము ఎంవోయూలు కుదుర్చుకోవడం లేదు. ఒప్పందాల్ని నేరుగా అమలు చేసే దశకు తీసుకొస్తున్నాం" అని స్పష్టం చేశారు. పెట్టుబడుల కోసం ఆర్సెలర్ మిట్టల్ కంపెనీని జూమ్‌కాల్ ద్వారా స్వయంగా ఆహ్వానించామని, దేశంలోనే అతిపెద్ద స్టీల్‌ప్లాంట్, డేటా సెంటర్లను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు.
"2019 నుంచి 2024 మధ్య జగన్ పాలనలో ఏపీ బ్రాండ్ పూర్తిగా దెబ్బతిన్న పరిస్థితి ఉంది. అమరావతిని కలిసి అభివృద్ధి చేద్దామని సింగపూర్ ప్రభుత్వమే ముందుకు వచ్చింది. కానీ, అప్పటి ప్రభుత్వం సింగపూర్‌తో ఉన్న ఒప్పందాల్ని నిర్లక్ష్యంగా రద్దు చేసింది. పారదర్శకతకు పేరుగాంచిన దేశమైన సింగపూర్‌పై అవినీతి ఆరోపణలు మోపారు.

## పరామర్శల పేరుతో బలప్రదర్శనలు



- జగన్ నెల్లూరు పర్యటనపై హోంమంత్రి అనిత స్పందన
- పరామర్శల పేరుతో జగన్ బలప్రదర్శనలు చేస్తున్నారని అనిత ఆగ్రహం
- బంగారుపాళ్యం వీడియోలను నెల్లూరు వీడియోలుగా చూపిస్తున్నారని ఆరోపణ

వైసీపీ అధినేత జగన్ నెల్లూరు పర్యటనపై రాష్ట్ర హోంమంత్రి అనిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రస్తుతం పరామర్శల పేరుతో జగన్ బలప్రదర్శనలు చేస్తున్నారని అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. . మిగతాది 2లో...



## ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్ ముందస్తు బెయిల్ రద్దు

- సంజయ్‌కు ముందస్తు బెయిల్ ఇస్తూ గతంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు కొట్టివేత
- అగ్నిమాపక విభాగంలో అవినీతి కేసులో సంజయ్‌పై ఏపీ ప్రభుత్వం ఎఫ్ఐఆర్
- ఈ కేసులో ఆయనకు ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చిన వైనం
- దాంతో హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేసిన ఏపీ ప్రభుత్వం

2లో.

## సత్యమేవ జయతే

### అంటూ బీఆర్ఎస్ ట్వీట్



- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు.. ముఖ్య నేతలతో కేసీఆర్ సమావేశం
- ఎర్రవెల్లిలోని తన నివాసంలో సమావేశమైన ముఖ్యమంత్రి
- మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలు
- సత్యమేవ జయతే అంటూ బీఆర్ఎస్ ట్వీట్

2లో.

## స్పీకర్ కు డెడ్ లైన్




- తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక తీర్పు
- ఈ వ్యవహారంలో స్పీకర్ మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలన్న సుప్రీంకోర్టు
- ఈ మేరకు సీజే బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశాలు జారీ



హైదరాబాద్,**జూలై 31ఆంధ్ర ప్రగతి**
తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. దీనిపై స్పీకర్ మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సీజే బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. ఈ వ్యవహారంలో తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది. న్యాయస్థానమే అనర్హత వేటు వేయాలన్న విజ్ఞప్తిని తోసిపుచ్చింది. ఈ సందర్భంగా 'ఆపరేషన్ సక్సెస్.. పేషెంట్ డెడ్' అన్న సూత్రం వర్తించకూడదని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. మిగతాది 2లో...

## నిందితులు ఏడుగురూ నిర్దోషులే



### మాలేగావ్ పేలుళ్ల కేసులో సంచలన తీర్పు..

- ఆరోపణలు ఎదుర్కొన్న వారిలో మాజీ ఎంపీ ప్రజ్ఞా ఠాకూర్
- 17 ఏళ్ల తర్వాత తీర్పు వెలువరించిన ఎన్ఐఏ కోర్టు

**జూలై 31ఆంధ్ర ప్రగతి**
దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2008 నాటి మాలేగావ్ పేలుళ్ల కేసులో నిందితులు అందరూ నిర్దోషులేనని ప్రత్యేక కోర్టు తీర్పు వెలువరించింది. ఈ కేసులో మాజీ ఎంపీ ప్రజ్ఞా ఠాకూర్, లెఫ్టినెంట్ కర్నల్ ప్రసాద్ పురోహిత్ సహా మొత్తం ఏడుగురు అభియోగాలు ఎదుర్కొన్నారు. మిగతాది 2లో...

# స్పీకర్ కు డెడ్ లైన్

(మొదటి పేజీ తరువాయి)

కాగా, తెలంగాణలో 10 మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ తరపున గెలిచి.. కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని స్పీకర్‌ని బీఆర్ఎస్ కోరింది. స్పీకర్ ఏ నిర్ణయమూ తీసుకోకుండా ఉండటంతో ఈ విషయంపై బీఆర్ఎస్ పార్టీ హైకోర్టుకు వెళ్లింది. హైకోర్టు.. స్పీకర్‌ను 4 వారాల్లో నిర్ణయం తీసుకోవాలని చెప్పగా.. స్పీకర్.. తనను ఆదేశించే అధికారం హైకోర్టుకు లేదు అన్నారు. దాంతో విషయం సుప్రీంకోర్టుకు చేరింది. ఇప్పుడు సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. తాము స్వయంగా వేటు వెయ్యలేమన్న సుప్రీంకోర్టు.. దీనిపై మూడు నెలల్లో స్పీకరే నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది.

### సుప్రీం తీర్పుపై నిపుణులతో చర్చించి నిర్ణయం
### స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పష్టీకరణ

ఫిరాయింపుల ఎమ్మెల్యేల వ్యవహారంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. తనకు మూడు నెలల గడువు విధించడంపై న్యాయ నిపుణులతో చర్చించాకే తదుపరి నిర్ణయానికి వెళ్తామని అన్నారు. ఈ క్రమంలో ధన్‌ఖడ్ వ్యాఖ్యల ప్రస్తావన తెచ్చారు. సుప్రీంకోర్టు తీర్పు పై న్యాయ నిపుణులతో చర్చిస్తా. మాజీ ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ ఏం మాట్లాడారో అందరూ చూశారు. వాటిని కూడా మేము పరిశీలిస్తున్నాం. గతంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చాం. సుప్రీంకోర్టు తీర్పును పరిశీలించాకే అన్ని వివరాలు త్వరలో చెప్తా అని అన్నారు. ఇదిలా ఉంటే.. పార్టీ మారిన పది మందిపై తొలుత తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఆ సమయంలో.. విచారణ షెడ్యూల్ కోసం సింగిల్ బెంచ్ జడ్జి తెలంగాణ స్పీకర్‌కు నాలుగు వారాల గడువు విధించారు. అయితే డివిజనల్ బెంజ్ దానిని కొట్టేసింది. ఇక ఇవాల్టి తీర్పులో ఫిరాయింపులపై చర్యల విషయంలో స్పీకర్‌కు సుప్రీం కోర్టు మూడు నెలల కాలపరిమితి విధించడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రపతి, గవర్నర్‌లకు గడువు విధిస్తూ సుప్రీం కోర్టు సంచలనాత్మక తీర్పు వెల్లడించింది.

# నిందితులు ఏడుగురూ నిర్దోషులే

(మొదటి పేజీ తరువాయి)

సుదీర్ఘంగా జరిగిన విచారణ తర్వాత వారంతా నిర్దోషులేనని ముంబై ప్రత్యేక కోర్టు తేల్చింది. తీర్పు సందర్భంగా కోర్టు ప్రాసిక్యూషన్ వాదనలలో లోపాలను ఎత్తిచూపింది. బాంబును స్కూటర్ కు అమర్చి పేలుడు జరిపారని ప్రాసిక్యూషన్ నిర్ధారించలేకపోయిందని, తగిన ఆధారాలు చూపలేకపోయిందని పేర్కొంది.

**మాలేగావ్ పేలుళ్లు..:** మహారాష్ట్రలోని మాలేగావ్‌లో 2008 సెప్టెంబరు 29న భారీ పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి ఆరుగురు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. సుమారు వందమందికి పైగా గాయపడ్డారు. ఈ కేసును తొలుత యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ (ఏటీఎస్) దర్యాప్తు చేపట్టగా.. కేసు తీవ్రత దృష్ట్యా తర్వాత ప్రభుత్వం దీనిని నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) కు అప్పగించింది. ఈ పేలుళ్లకు సంబంధించి అప్పటి ఎంపీ ప్రజ్ఞా ఠాకూర్ పైనా ఆరోపణలు వచ్చాయి. ప్రజ్ఞా ఠాకూర్ కు చెందిన మోటార్ సైకిల్ కు బాంబు అమర్చారని దర్యాప్తులో తేలిందని అధికారులు చెప్పారు. దీంతో ఈ కేసులో ప్రజ్ఞా ఠాకూర్ ను నిందితురాలిగా చేర్చారు. ఈ కేసులో ఇప్పటివరకు 220 మంది సాక్షులను విచారించగా.. వారిలో 15 మంది అంతకుముందు తాము ఇచ్చిన వాంగ్మూలానికి విరుద్ధంగా మాట్లాడారు.ఐ

# ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్ ముందస్తు బెయిల్ రద్దు

**జూలై 31ఆంధ్ర ప్రగతి**

ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్ ముందస్తు బెయిల్‌ను సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఆయనకు ముందస్తు బెయిల్ ఇస్తూ గతంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కొట్టివేస్తూ గురువారం ఆదేశాలు జారీ చేసింది. అగ్నిమాపక విభాగంలో అవినీతి కేసులో సంజయ్‌పై ఏపీ ప్రభుత్వం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఈ కేసులో ఆయనకు ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చింది. దాంతో హైకోర్టు తీర్పును ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. దీనిపై సుదీర్ఘ వాదనల తర్వాత జస్టిస్ ఎన్‌వీఎన్ భట్టి, జస్టిస్ అమానుతుల్లా ధర్మాసనం ఈ రోజు తీర్పును వెల్లడించింది. ఇక, విచారణ సందర్భంగా ఏపీ హైకోర్టు తీర్పుపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ముందస్తు బెయిల్ దశలోనే ట్రయల్‌ను పూర్తి చేసినట్టు ఉందని మండిపడింది.

# సత్యమేవ జయతే అంటూ బీఆర్ఎస్ ట్వీట్

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎర్రవెల్లిలోని తన నివాసంలో పార్టీ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులు కేటీఆర్, హరీశ్ రావు, జగదీశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది.పార్టీ మారిన ఎమ్మెల్యేలపై స్పీకర్ మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో బీఆర్ఎస్ 'ఎక్స్' వేదికగా స్పందించింది. సత్యమేవ జయతే అంటూ ట్వీట్ చేసింది. తెలంగాణలో ఉప ఎన్నికలు అనివార్యం కానున్నాయని పేర్కొంది.

# పరామర్శల పేరుతో బలప్రదర్శనలు

(మొదటి పేజీ తరువాయి)

జగన్ పర్యటనలకు తాము అభ్యంతరం చెప్పబోమని, అయితే వైసీపీ సరైన సమాచారం ఇవ్వడం లేదని ఆమె ఆరోపించారు. తగిన సమాచారం అందిస్తే, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆమె స్పష్టం చేశారు. మహిళల గురించి నీచంగా మాట్లాడిన వ్యక్తి ఇంటికి వెళ్లి జగన్ పరామర్శించడం ఏంటని అనిత తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

సాక్షి ఛానెల్‌లో ఫేక్ వీడియోలు ప్రసారం అవుతున్నాయని, బంగారుపాళ్యం పర్యటన వీడియోలను నెల్లూరు పర్యటన వీడియోలుగా చూపిస్తున్నారని అనిత ఎద్దేవా చేశారు. పాత పర్యటనల వీడియోలను కూడా ప్రసారం చేస్తున్నారని, లేనిది ఉన్నట్టు, ఉన్నది లేనట్టు సాక్షిలో చిత్రీకరిస్తున్నారని ఆమె అన్నారు.

ఇవాళ జగన్ పర్యటనలో తమ కానిస్టేబుల్‌కు చేయి విరిగిందని అనిత వెల్లడించారు. జగన్ ఏ పర్యటనకు వెళ్లినా ఏదో ఒక అవాంఛనీయ ఘటన జరుగుతుందని ఆమె విమర్శించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని హోంమంత్రి హెచ్చరించారు.ప్రజాసేవలో ఉన్న మహిళలపై వైసీపీ నేతలు ఇష్టానుసారం మాట్లాడుతున్నారని ఆమె మండిపడ్డారు. తన తల్లి, చెల్లి గురించి గతంలో నీచాతినీచంగా మాట్లాడినప్పుడు జగన్ ఎందుకు స్పందించలేదని అనిత ప్రశ్నించారు. తల్లి, చెల్లిపై కోర్టులో విజయం సాధించినందుకు జగన్ సంబరపడుతున్నారని విమర్శించారు. గతంలో వైసీపీ సామాజిక మాధ్యమాల్లో కొందరు వ్యక్తులు జగన్ తల్లి, చెల్లిపై అసభ్యకర పోస్టులు పెట్టినా, జగన్ మౌనంగా ఉన్నారని గుర్తుచేశారు. మహిళలపై వ్యాఖ్యలు చేసిన వారిని పరామర్శించేందుకు ఇప్పుడు నెల్లూరు వచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటికి జగన్ వెళ్లడాన్ని అనిత ఈ సందర్భంగా పరోక్షంగా ప్రస్తావించారు. ప్రసన్నకుమార్ రెడ్డి ఇటీవల టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపడం తెలిసిందే.

# 2న అన్నదాత సుఖీభవకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

అదే రోజున పీఎం కిసాన్ పథకం నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.6,000 సాయంతో కలిపి రాష్ట్ర వాటాగా మరో రూ.14,000 కూటమి ప్రభుత్వం ఇవ్వనుంది. అన్నదాత సుఖీభవ పథకం కింద ఏడాదికి రైతుకు రూ.20,000 నగదును 3 విడతలుగా ప్రభుత్వం ఇవ్వనుంది. మొదటి విడతలో రాష్ట్రం వాటా రూ.5,000.. కేంద్రం వాటా రూ.2,000 చొప్పున ఆగస్టు 2న విడుదల చేయనున్నారు. రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు 'అన్నదాత సుఖీభవ'తో లబ్ది చేకూరనుంది. ఇందుకోసం రూ.2,342.92 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో పీఎం కిసాన్ మొదటి విడత



కింద కేంద్ర ప్రభుత్వం రూ.831.51 కోట్లు– రైతుల ఖాతాలో జమచేయనుంది. కాగా, రాష్ట్ర రాజధాని అమరావతి బ్యూటిఫికేషన్, గ్రీన్ –బ్లూ మాస్టర్ ప్లాన్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్, ఏడీసీ సీఎండీ లక్ష్మీ పార్థసారధి హాజరయ్యారు. అమరావతిలో ట్రంక్ రోడ్లు, ఇతర అనుబంధ రోడ్లు, ఎల్పీఎస్ రోడ్లు, బఫర్ జోన్లలో ఎ÷–లాంటేషన్, బ్యూటిఫికేషన్, అవెన్యూ ఎ÷–లాంటేషన్‌పై చర్చించారు. అమరావతిలో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో పార్కులు, హరిత ప్రాంతం ఉండేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఔషధ మొక్కలను నాటడంతో పాటు– అమరావతిలో బయోడైవర్సిటీ– ఉండేలా కార్యాచరణ చేపట్టాలని అధికారులకు సీఎం సూచించారు. గ్రీన్ బెల్ట్ ప్రాంతంలో దేశీయ వృక్షజాతులు ఉండేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. రివర్ ఫ్రంట్ కూడా సుందరంగా కనిపించేలా శ్రద్ధ పెట్టాలని అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

# ప్రశ్నించేవారి గొంతు నొక్కేస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

మా పార్టీ వాళ్లను పరామర్శించడానికి వస్తే తప్పేంటి?.. పర్యటన నేపథ్యంలో ఆంక్షలు విధించడం విడ్డూరంగా ఉందని అన్నారాయన. గురువారం నెల్లూరు పర్యటనలో భాగంగా.. అక్రమ కేసుల్లో జైల్లో ఉన్న మాజీ మంత్రి కాకాణితో ములాఖత్ అయ్యారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి మీడియాతో వైఎస్ జగన్ మాట్లాడారు. మా పార్టీ శ్రేణులు, అభిమానులు రాకుండా రోడ్లను తవ్విన అధ్వాన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రతిపక్ష నేతను చూసి చంద్రబాబు ఇంతలా ఎందుకు భయపడుతున్నారు?. ఇవాళ వేల మంది పోలీసులు.. లెక్కలేనంత మంది డీఐజీలు, డీఎస్పీలు ఉన్నారు. వీళ్లంతా నా సెక్యూరిటీ– కోసం కాకుండా.. అభిమానులను ఆపడం కోసం ఉన్నారు. సూపర్‌సిక్స్ అంటూ ప్రజలను మోసం చేశారు. నాడు నేడు ఆగిపోయింది. ఇంగ్లీష్ మీడియం ఆగిపోయింది. అన్ని పథకాలు ఆపేశారు. వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేశారు. తన పాలన చూసి చంద్రబాబే భయపడుతున్నారు. ప్రజలకు సమాధానం చెప్పుకోలేకే రెడ్‌బుక్ రాజ్యాంగం. ప్రశ్నించేవారి గొంతులను నొక్కేస్తున్నారు. ఆరుసార్లు ఎమ్మెల్యే అయిన ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై దాడికి ప్రయత్నించారు. ప్రసన్న ఇంటిపైకి 80 మందిని పంపి దాడి చేయించారు. మారణాయుధాలతో ఇంట్లోకి ప్రవేశించి.. ఫర్నీచర్ ధ్వంసం చేశారు. ఆ దాడితో ప్రసన్న తల్లి వణికిపోయారు. ఆ సమయంలో ప్రసన్న ఇంట్లో లేరు కాబట్టి సరిపోయింది. లేకుంటే చంపి ఉండేవారేమో. ఇళ్లపై దాడులేంటి.. మనుషుల్ని చంపాలని చూడడమేంటి?. మనిషి నచ్చకపోతే చంపేస్తారా?.. ఇలాంటి దిగజారుడు



రాజకీయాలు గతంలో చూడలేదు. మా పార్టీ మహిళా నేతలు రోజా, ఉప్పాడ హారిక, విడదల రజిని లాంటి వాళ్లను ఉద్దేశించి టీ–డీపీ నేతలు ఎంత దారుణంగా మాట్లాడారో అంతా చూశారు. రాష్ట్రంలో చంద్రబాబు విషబీజాలు నాటారు.. కాకాణి గోవర్ధన్‌పై 14 కేసులు పెట్టారు. కావలిలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై దాడి చేశారు. దానిని ప్రశ్నించినందుకే తప్పుడు సాక్ష్యాలు సృష్టించి కాకాణిపై కేసులు పెట్టారు. ఒక రాజకీయ నాయకుడు ప్రెస్ మీట్ పెడితే.. దానిని వాట్సాప్‌లో షేర్ చేస్తే కేసులు పెడతారా?. ఒక కేసు అయిపోగానే మరో కేసు పెట్టి వేధిస్తున్నారు. ఏ తప్పు చేశాడని కాకాణిపై కేసులు పెట్టారు?. శాడిజం చంద్రబాబు నరనరాన పేరుకుపోయిందనడానికి ఇదే నిదర్శనం అని జగన్ అన్నారు. టీ–డీపీ కార్యకర్త సాక్ష్యం చెబితే కాకాణిపై కేసు పెడతారా?. మాగుంట శ్రీనివాసులు ఫోర్జరీ కేసులో చొవ్వా చంద్రబాబు కోసం కాకాణిపై కేసు పెడతారా?. టీ–డీపీ నేతల దాడుల్లో గాయపడిన బాధితులను పరామర్శించినా కేసులు పెడతారా?. పోలీసుల పక్షపాత ధోరణిని ఎత్తి చూపించినా కేసులు పెడతారా?. ఇంతకన్నా అన్యాయమైన పరిస్థితులు ఉంటాయా?.. అని జగన్ ప్రశ్నించారు.

లిక్కర్ మాఫియాకు డాన్ చంద్రబాబే. కూటమి ప్రభుత్వంలో ఇల్లీగల్ పర్మిట్ రూంలో మద్యం అమ్ముతున్నారు. ఎమ్మార్పీ కంటే అధిక రేట్లకు అమ్ముతున్నారు. మద్యం కమీషన్లు చంద్రబాబు, ఎమ్మెల్యేలే పంచుకుంటు–న్నారు. సిలికా, క్వార్ట్జ్‌ను విచ్చలవిడిగా దోచేస్తున్నారు. మైన్స్ కమీషన్లు చంద్రబాబు, లోకేష్‌కే చేరుతున్నాయి. పరిశ్రమలు నడుపుకోవాలన్నా.. ముడుపులు చెల్లించాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. చంద్రబాబు పాలన ఎంత దారుణంగా ఉందో చెప్పడానికి ఈ పరిస్థితులే ఉదాహరణలు. నందిగం సురేష్‌ను జైల్లో పెట్టారు. వల్లభనేని వంశీని చిత్రహింసలు పెట్టారు. కాలేజీ రోజుల నాటి గొడవ.. పెద్దిరెడ్డితో కోపంతోనే మిథున్‌రెడ్డిపై చంద్రబాబు లిక్కర్ కేసు పెట్టారు. తన సొంత నియోజకవర్గంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాడనే కోపంతోనే చంద్రబాబు కేసు పెట్టించాడు. కొడాలి నాని, పేర్ని నాని.. పేర్ని నాని భార్యను, అనిల్ కుమార్ యాదవ్‌ను వేధిస్తున్నారు. ఇలా ఎంతో మంది(పేర్లు చదివి వినిపించారు) అన్యాయాలను ప్రశ్నిస్తున్నవాళ్ల మీద తప్పుడు కేసులు పెట్టారు అని జగన్ అన్నారు. చంద్రబాబూ.. మీరు ఏదైతే విత్తుతారో అదే రేపు పండుతుంది. ఎల్లకాలం మీ ప్రభుత్వం ఉండదు. కళ్లు మూసి తెరిచేలోపే మూడేళ్లు గడుస్తుంది. అప్పుడు మా ప్రభుత్వమే వచ్చింది. అప్పుడు కచ్చితంగా చంద్రబాబుకి, చంద్రబాబు అడుగులకు మడుగులు ఒత్తిన అధికారులకు లెక్క జమ తీసి చట్టం ముందు నిలబెడుతాం. తప్పు చేసిన ప్రతీ ఒక్కరికి శిక్ష తప్పదు. ఇప్పటి–కై–నా అది గుర్తించండి.. అని జగన్ మరోసారి హెచ్చరించారు.

# రూ.45 వేల కోట్ల పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)

అమర్‌రాజా, లులు వంటి కంపెనీలను రాష్ట్రం నుంచి వెళ్ళగొట్టారు" అని లోకేశ్ గత ప్రభుత్వ తీరును ఎండగట్టారు.

"అయినా ఏపీకి అదృష్టంగా చంద్రబాబు గారు ఉన్నారు. కర్ణాటకకు బెంగళూరు, తమిళనాడుకు చెన్నై ఎలాగో... ఏపీలో ఐటీ రంగ అభివృద్ధికి విశాఖపట్నంను కేంద్రంగా తీర్చిదిద్దాలని నిర్ణయం తీసుకున్నాం" అని ఆయన పునరుద్ఘాటించారు.

టీసీఎస్‌కు భూ కేటాయింపులపై విలేకరులు అడిగిన ప్రశ్నకు లోకేశ్ స్పందిస్తూ, "టీసీఎస్‌కు ఎకరానికి కేవలం రూ.99 పైసలకే భూమిని కేటాయించాం. ఏ రాష్ట్రం చేయనంతగా మేము ఈ నిర్ణయం తీసుకున్నాం. వైసీపీ నేతలు దీనిపై కోర్టుకెళ్లారు. ఇదే ధరకు మా సొంత కంపెనీ అయిన హెరిటేజ్‌కైనా ఇవ్వలేదు. ఉద్యోగాలు వస్తాయని భావించి టీసీఎస్‌కు ఇచ్చాం. ఇందులో తప్పేం ఉంది?" అని ప్రశ్నించారు.

"వైసీపీ తీసుకొచ్చిన పెట్టుబడులకంటే మేము 14 నెలల్లోనే ఎక్కువ పెట్టుబడులు రప్పించాం. ఇది మా పాలనకి నిదర్శనం" అని లోకేశ్ అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు రాకుండా వైసీపీ కుట్ర చేస్తోందని ఆయన ఆరోపించారు. "ఏపీలో పెట్టుబడులు రాకుండా చేయాలనే ఉద్దేశంతో మురళీకృష్ణ అనే వ్యక్తి సింగపూర్ అధికారులకు ఈమెయిల్ పంపారు. 'రేపో మాపో ప్రభుత్వం మారిపోతుంది' అని అందులో పేర్కొన్నారు. అతడికి వైసీపీ నేతలతో సంబంధాలున్నాయని సమాచారం ఉంది" అని లోకేశ్ పేర్కొన్నారు.

"ఇక తమిళనాడులో పెట్టుబడుల కోసం డీఎంకే, ఏఐడీఎంకే కలిసి పనిచేస్తే, ఏపీలో మాత్రం వైసీపీ నేతలు కంపెనీలకు లేఖలు రాస్తున్నారు. ఇలా లేఖలు రాస్తే పెట్టుబడిదారులు ఎలా ముందుకు వస్తారు? చివరికి నష్టపోయేది తెలుగువారే కదా" అని మంత్రి లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు.

బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ నాయకుల ఆరోపణలను ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా ఖండించారు. సింగపూర్ నుంచి తిరిగొచ్చిన ఆయన ఆ పర్యటన వివరాలను ఇవాళ మీడియా సమావేశం ఏర్పాటు చేసి వెల్లడించారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలపై స్పందించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు తాము ఎప్పుడూ అడ్డుపడలేదని స్పష్టం చేశారు. సముద్రంలోకి వెళ్ళే మిగులు జలాలను ఉపయోగించుకుంటే తప్పేంటని ప్రశ్నించారు. మిగులు జలాలను రాయలసీమకు తరలిస్తే తెలంగాణకు ఇబ్బంది ఎందుకని నిలదీశారు. నీళ్లు లేనప్పుడు ఒక ఏడాది ప్రాజెక్టును ఖాళీగా ఉంటే ఏమవుతుంది? నీళ్లు అందుబాటులో ఉన్నప్పుడే లిఫ్ట్ చేస్తామని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా లోకేశ్ ను ఓ మీడియా ప్రతినిధి బనకచర్లకు అనుమతులు ఉన్నాయా? అని ప్రశ్నించారు. అందుకు లోకేశ్ స్పందిస్తూ, రెగ్యులేటరీ కమిటీ అనుమతి లేకుండా కాళేశ్వరం ప్రాజెక్టును ఎలా నిర్మించారని ప్రశ్నించారు. కొందరు రాజకీయ స్వార్థం కోసం ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టి తెలుగువారి మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో పెట్టుబడులను తాము ఎప్పుడైనా అడ్డుకున్నామా అని ప్రశ్నించారు.

తెలుగువారి కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, తెలుగువారు నెం.1గా ఉండాలన్నదే తమ లక్ష్యమని లోకేశ్ పునరుద్ఘాటించారు. తెలుగువారి సంక్షేమం కోసమే ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారని గుర్తు చేశారు. రాజకీయాల కోసం ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టడం సరికాదని హితవు పలికారు.

బనకచర్ల ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ భూభాగంపైనే ప్రతిపాదించబడిందని, 'అక్కడొక రూల్, ఇక్కడొక రూలా? తెలంగాణకు ఒక నీతి... ఆంధ్రకు మరో నీతా?' అని లోకేశ్ ప్రశ్నించారు. తామేమీ కాళేశ్వరం ప్రాజెక్టుకు చిల్లు పెట్టి తెలంగాణ నీళ్లను తీసుకోవడం లేదని స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టుపై పూర్తిస్థాయి చర్చ జరగాలని తాము కోరుకుంటున్నామని తెలిపారు. నదుల అనుసంధానం అత్యవసరమని లోకేశ్ ఉద్ఘాటించారు. గోదావరి దేవుడిచ్చిన వరమని, కృష్ణా వరద నీరు తరలించి 80 శాతం రిజర్వాయర్లను నింపామని తెలిపారు. లైనింగ్ చేసి రాయలసీమకు నీళు తీసుకెళ్లడం తమ నిబద్ధతకు నిదర్శనమని అన్నారు.

లిక్కర్ కుంభకోణంపై వస్తున్న ఆరోపణలకు సంబంధించి, ఏ పెట్టెలో ఎంత డబ్బు చేరుతుందో జగన్‌కే బాగా తెలుసని మంత్రి నారా లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ శివార్లలోని ఓ ఫాంహౌస్ లో పెద్దఎత్తున డబ్బు పట్టుబడటంపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు స్పందిస్తూ, ఈ కుంభకోణంలో ఎంత మొత్తం చేతులు మారిందో తెలుసుకోవాలంటే జగన్‌ను అడగాలని లోకేశ్ ఎద్దేవా చేశారు.

లోకేశ్ మాట్లాడుతూ, "దేశంలో ఎక్కడైనా లిక్కర్ కంపెనీ రూ. 400 కోట్ల బంగారం కొంటుందా? లిక్కర్ బంగారంతో తయారు చేస్తారా?" అని ప్రశ్నించారు. అవినీతి సొమ్ముతో అద్భుతమైన పెట్టుబడులు పెట్టవచ్చని వీరు నిరూపించారని, ఇది రాజకీయాల్లో నేరమయతత్వానికి గొప్ప ఉదాహరణ అని విమర్శించారు. అదాన్ డిస్టిలరీ నుంచి పిఎల్ఆర్ కంపెనీకి డబ్బు బదిలీ అయిందని, అక్కడి నుంచి జగన్‌కు చేరిందని లోకేశ్ స్పష్టం చేశారు. పీఎల్ఆర్ సంస్థ అవినీతి కంపెనీ అని, లిక్కర్ కంపెనీ నుంచి పీఎల్ఆర్ కు ఎందుకు డబ్బు వెళ్లిందో సూటిగా ప్రశ్నిస్తున్నానని లోకేశ్ డిమాండ్ చేశారు. తమ అకౌంట్ కు డబ్బు వచ్చిన మాట నిజం కాదని పెద్దిరెడ్డి చెప్పగలరా అని ఆయన సవాల్ విసిరారు. గత ప్రభుత్వ హయాంలో అమాయకుల ప్రాణాలను బలిగొన్న కల్తీ మద్యంపై కూటమి పోరాడిందని, ఇప్పుడు పారదర్శకమైన పాలసీని తీసుకొచ్చామని లోకేశ్ తెలిపారు.

రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులు ఉన్నాయన్న జగన్ వ్యాఖ్యలను లోకేశ్ తీవ్రంగా ఖండించారు. "అటువంటి పరిస్థితులే ఉంటే జగన్ బయట తిరిగే వారా? స్వేచ్ఛగా హెలికాప్టర్‌లో తిరుగుతున్నారు, ఆయనకు పూర్తిస్థాయిలో భద్రత కల్పిస్తున్నాం" అని లోకేశ్ పేర్కొన్నారు. నెల్లూరులో జగన్ పర్యటించే ప్రాంతంలో జరుగుతున్న నిర్మాణ పనుల వల్ల మట్టి తొలగించబడిందని, దాన్ని తమపై రుద్దవద్దని ఆయన స్పష్టం చేశారు. అనంతపురం పర్యటన సందర్భంగా వైసీపీ కార్యకర్తలు హెలికాప్టర్ అద్దాన్ని పగలగొట్టడం వల్ల రూ. 16 లక్షల నష్టం వచ్చిందని అద్దెకు ఇచ్చిన సంస్థ వాపోయిందని లోకేశ్ గుర్తు చేశారు.

మాజీ ముఖ్యమంత్రి బయటకు వెళితే 3,000 మంది పోలీసులను వినియోగిస్తున్నామని, ముఖ్యమంత్రికి కూడా అంత భద్రత ఉండదని లోకేశ్ వివరించారు. ఈరోజు నెల్లూరు పర్యటనలో కూడా వైసీపీ కార్యకర్తలు పోలీసులను కొట్టారని, పోలీసులు లేకుండా చేస్తే జగన్ ఎక్కడికైనా వెళ్లగలరా అని ఆయన ప్రశ్నించారు.


# ఏవి సుబ్బారెడ్డిని కలిసిన జేశాప్ కమిటీ సభ్యులు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 31:** గురువారం నంద్యాలలోని ఏవి సుబ్బారెడ్డి స్వగృహంలో జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అబ్రహం ఆధ్వర్యంలో జేశాప్ ప్రతినిధులు,క్షమిటీ సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా ఏవి సుబ్బారెడ్డిని శాలువా, పూలమాలతో సన్మానించారు.ఈ సందర్భంగా ఏవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ నిత్యం వార్తల సేకరణలో బిజీగా ఉండే విలేకరులు ఒత్తిడిని తగ్గించుకునేందుకు అప్పుడప్పుడు క్రీడలు ఆడడం ద్వారా మానసిక ఉల్లాసం శారీరక దృఢత్వం కలుగుతుందని అన్నారు. జేశాప్ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో జేశాప్ అధ్యక్షుడు మధు, ప్రధాన కార్యదర్శి శివ శంకర్ రెడ్డి, సహాయ కార్యదర్శిలు సాయి వర్మ,ప్రదీప్, కమిటీ సభ్యులు బాష ,చోటు సింగ్,గణేష్,సుజీవ్,మల్లేష్, భరత్, రఘునాథరెడ్డి ,పవన్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఫ్రెండ్ యాప్ ఇంస్టాగ్రామ్ లను నిషేధించాలి

**ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుమల్ల శ్రీధర్ నాయుడు డిమాండ్.**



**ఆంధ్ర ప్రగతి మార్కాపురం జూలై 31:** ప్రకాశం జిల్లా మార్కాపురం లో 11వ మహాసభల్లో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి శ్రీధర్ నాయుడు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో మహిళలు అంతకులు గా ఎక్కువ శాతం లో ఉంటున్నారు సొంత భర్తను కడుపులో పుట్టిన బిడ్డలని చంపుతున్నారు ఈ మధ్యకాలంలో ఆర్టీసీ బస్టాండ్ నందు తన బిడ్డను వదిలి ఇంస్టాగ్రామ్ లో ఫ్రెండ్ అయ్యాడు అంటూ వాడితో వెళ్లిపోయింది ఈ దరిద్రం చాలా దంటూ ఫ్రెండ్ యాప్ రాత్రిపూట అబ్బాయిలు అమ్మాయిలతో మాట్లాడొచ్చని పరోక్ష అక్రమ సంబంధాలుగా దీన్ని ప్రభుత్వం గుర్తించాలని ఇలాంటి యాప్ల దయచేసి నిషేదించాలి. జిల్లా అధ్యక్షులు అవినాష్ మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా ఆర్ ఎస్ యు చేస్తున్న అలుపెరుగని ఉద్యమాలు చేస్తున్నామని విద్యార్థిని విద్యార్థులతోపాటు నిరుద్యోగ సమస్యలు పై కూడా పోరాటాలు చేశామని వారు తెలియపరిచారు. జిల్లా కార్యదర్శి బి.శ్యామ్ జిల్లా ఉపాధ్యక్షులుటి. వర్షిత్. ఒంగోల్ నగర అధ్యక్షులు సురేష్ నాయకులు పాల్గొన్నారు.

# ఏమ్మా శబరి బాగున్నారా, నాన్న ఎలా ఉన్నారు.

**ఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణలో సినీనటుడు నందమూరి బాలకృష్ణ, నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిల ఆత్మీయ పలకరింపు.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జూలై 31:** గురువారం పార్లమెంట్ భవనంలో తెలుగు ప్రేక్షకుల అభిమాన నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరిలు మర్యాదపూర్వకంగా కలుసుకొని ఆత్మీయంగా పలకరించుకున్నారు. నాన్న ఎలా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి గురించి ఎంపీ శబరి ద్వారా సినీనటుడు బాలకృష్ణ వాకబు చేశారు. పార్లమెంట్ ద్వారా రాష్ట్రానికి రావాల్సిన నిధులపై కృషి చేయాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ఎమ్మెల్యే బాలకృష్ణ సూచించారు.



# అభివృద్ధి సంక్షేమానికి అడ్డాగా మారిన ఆళ్ళగడ్డ.

**తెలుగు యువత ఉపాధ్యక్షులు మెట్ల భాస్కర్.**





**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ జూలై 31:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ సారధ్యంలో ఆళ్లగడ్డ నియోజకవర్గం అడ్డాగా మారిందని నంద్యాల జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు మెట్ల భాస్కర్ పేర్కొన్నారు.

కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే శాశ్వత అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలుపరిచిన ఘనత ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమ అఖిల ప్రియ కే దక్కుతుందని మెట్ల భాస్కర్ అన్నారు. పార్టీలకు వర్గాలకు ప్రాంతాలకు అతీతంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం భూమా కుటుంబానికె దక్కుతుందని అన్నారు. రుద్రవరం మండలం ఎర్రగుడి దిన్నె రుద్రవరం రస్తా మధ్యలో నూతన బ్రిడ్జి నిర్మాణ ములో భాగంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆమె సోదరుడు భూమా జగత్ విఖ్యాత రెడ్డి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనగా తాను హాజరైనట్టు మెట్ల భాస్కర్ తెలియజేశారు.

# ఆగస్టు 1న 3500 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రాక.

**ప్రతి రైతు ఈ పంట మరియు పంటల బీమా నమోదు చేసుకోవాలి.**

**జిల్లావ్యాప్తంగా ఆయకట్టు అభివృద్ధికి ఆర్ఆర్ఆర్ (రిపేర్, రేనోవేషన్ అండ్ రెస్టోరేషన్)) క్రింద రూ.138 కోట్లతో ప్రతిపాదించిన 91 పనుల ప్రణాళిక.**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జూలై 31:** ఆగస్టు 1న జిల్లాకు 3500 మెట్రిక్ టన్నుల యూరియా రానున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు.గురువారం స్థానిక కలెక్టరేట్లోని తన చాంబర్లో వివిధ అంశాలపై ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాకు ఆగస్టు 1న వచ్చే యూరియాను అవసరమైన ప్రాంతాలలో రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. ఇవేకాక ఇప్పటికే జిల్లాలో అదనంగా మరొక 1100 మెట్రిక్ టన్నుల యూరియా లభ్యత ఉందన్నారు. యూరియాను అవసరమైన మేరకే రైతులు వినియోగించాలని ఈ విషయాన్ని విస్తృతంగా వ్యాప్తి చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు కలెక్టర్ ఆదే సూచించారు. అదేవిధంగా జిల్లాలో చేపట్టిన ఈ పంటను నమోదు ను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ప్రతి రైతు ఈ పంట నమోదు తో పాటు పంటల బీమా కూడా చేసుకోవాలని చెప్పారు. భూగర్భ జలాలు అడుగంటిన ప్యాపిలి, డోన్, కొలిమిగుండ్లలో నీటి సంరక్షణ చర్యలు విస్తృతం చేయాలి.గత జూన్ మాసంలో ఏర్పడిన వర్షాభావం వల్ల ఫ్యాపిలీ, డోన్ మరియు కొలిమిగుండ్ల మూడు మండలాలలో భూగర్భ జలాలు చాలా లోతుకు వెళ్లాయన్నారు. ఇందులో ఫ్యాపిలీలో 24.23 మీటర్లు, డోన్ లో 23.46 మీటర్లు, కొలిమిగుండ్లలో 26.67 మీటర్ల లోతుకు భూగర్భ జలాలు అడుగంటినట్లు చెప్పారు. సదరు మూడు మండలాలలో నీటి నిర్వహణ పద్ధతిని అభివృద్ధి చేయాలన్నారు. ఈ సందర్భంగా చేపట్టాల్సిన నీటి సంరక్షణ చర్యలపై అధికారులతో కలెక్టర్ చర్చించారు. నీటి సంరక్షణ విషయమై ప్రజలలో కూడా అవగాహన పెంచాలన్నారు. జిల్లాలో భూగర్భ జలాల లభ్యతను దృష్టిలో ఉంచుకొని 16 మండలాలలో మైక్రో వాటర్ షెడ్ల ప్రోగ్రాంల కొరకు 18 ప్రాజెక్టుల ద్వారా అభివృద్ధి చేయడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపడానికి పక్కాగా నివేదికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఫాం పాండ్లు, డగౌట్ పాండ్లు, పెద్ద, చిన్న పర్కులేషన్ ట్యాంకులు, రాక్ ఫీల్ ట్యాంక్స్, ట్రెంచ్ లు తదితర వాటర్ షెడ్ ప్రోగ్రాంలను చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తోంది. నీటి సంరక్షణ చర్యలలో అనుకున్న మేర ఫలితాలు సాధించడానికి సాంకేతికంగా కూడా పరిశీలన చేసి ఆ మేరకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జల వనరుల శాఖ, డ్వామా వాటర్ షెడ్ టీం, గ్రౌండ్ వాటర్, నాబార్డ్ శాఖల అధికారులు సమన్వయంగా చర్చించి తగిన ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. జిల్లావ్యాప్తంగా ఆయకట్టు అభివృద్ధికి ఆర్ఆర్ఆర్ (రిపేర్, రేనోవేషన్ అండ్ రెస్టోరేషన్)) క్రింద రూ.138 కోట్లతో ప్రతిపాదించిన 91 పనుల ప్రణాళిక.

జిల్లాలోని ఆయకట్టును అభివృద్ధి చేయడానికి కోట్లతో 91 పనులను ప్రతిపాదించడం జరిగిందన్నారు. ఇందులో కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం ఖర్చును భరిస్తాయన్నారు. ఇవే కాక రెండవ దశలో మరొక 19 పనులను రూ.16 కోట్లతో ప్రతిపాదించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. సదరు ప్రతిపాదనలు సాంకేతికంగా పరిపాలనపరమైన ఆమోదం పొంది నిధులు మంజూరైన పిదప ప్రణాళిక బద్ధంగా పనులను చేపట్టాలని జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో వ్యవసాయ, జల వనరుల శాఖ, డ్వామా, భూగర్భ జలాలు శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# దళిత హక్కుల పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తున్నాం.

**అట్రాసిటీ కేసుల విషయమంలో అధికారులు నిర్లిప్తంగా ఉండ కూడదు.**

**బాధితుల పక్షాన పోలీసులు నిలబడి ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి.**

**సమసమాజ నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తున్నాం.**

**-ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్.**




**ఆంధ్ర ప్రగతి విజయవాడ, జులై 31:** దళితుల హక్కులను కాపాడటమే లక్ష్యంగా ఎస్సీ కమిషన్ పనిచేస్తుందని ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ తెలిపారు. ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లో గల ఎస్సీ కమిషన్ ఆఫీస్ లో బుధవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణం, కుల రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తామన్నారు. ఈ ఏడాది మొత్తం 135 ఎట్రాసిటీ కేసులు వచ్చాయని, అదేవిధంగా 3 నెలల్లో 78 కేసులు వచ్చాయన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో మొత్తం 13 ఎట్రాసిటీ కేసులు వస్తే అందులో 3 కేసులు మాత్రమే నమోదు చేశారన్నారు. దీన్ని భట్టి చూస్తే అట్రాసిటీ కేసులు వచ్చినా అధికారులు వాటిని నమోదు చేయడం లేదని అని అన్నారు. కొంతమంది అధికారులు కేసుల నమోదు చేయడంలో నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నారని, ఫిర్యాదు దారుడు పోలీస్ స్టేషన్ కు వస్తే ఎఫ్ఐఆర్ నమోదు చేయడం లేదన్నారు. ఇలాంటి పరిస్థితులు మారాలని, అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి బాధలో ఉన్నవాడు తమ దగ్గరకు వస్తే ఎఫ్ఐఆర్ నమోదు చేసి సవివరమైన రిపోర్టు పంపించాల్సి ఉందన్నారు. కమిషన్ చైర్మన్ గా విశేషాధికారాలు ఉంటాయని, షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిష్కారంలో రాజీపడేది లేదన్నారు.

భూములకు సంబంధించి రీసర్వేలో పోలీసులకు ఏమైనా ఫిర్యాదులు వస్తే తీసుకోవాలన్నారు. రెసిడెన్షియల్ హాస్టల్స్ లో సీట్ల కోసం చాలా డిమాండ్ ఉందని 300 సీట్లకు గాను 3,000 మంది విద్యార్థులు అప్లై చేసే పరిస్థితులు ఉన్నాయని, అధికారులు దీన్ని సరిచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సుబ్రహ్మణ్యం హత్య విషయంలో ఎమ్మెల్సీ అనంత బాబు కేసు పై చర్యలు తీసుకోవాలని కోరారు. మృతి చెందిన డాక్టర్ సుధాకర్ విషయంలో కూడా అవసరమైన న్యాయం చేస్తామన్నారు. వేధింపులతో పోలీసు స్టేషన్ కు వచ్చే బాధితులకు ఊరట నిచ్చేలా పోలీసులు వ్యవహరించి అట్రాసిటీ పై ఎఫ్ఐఆర్ నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. బాధితులు పోలీసు స్టేషన్ కు వస్తే కేసులు పెట్టడం లేదని, అధికారులు నిర్లిప్తింగా వ్యవహరిస్తున్నారన్నారు. కర్నూలు, నంద్యాలలో ఎక్కువగా అట్రాసిటీ కేసులు వస్తున్నాయన్నారు.

# జిల్లాలో అన్నదాత సుఖీభవ పథకాన్ని పకడ్బందీగా చేపట్టాలి.

**పి4 లక్ష్యసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జులై 31:** నంద్యాల జిల్లాలో అన్నదాత సుఖీభవ పథకాన్ని పకడ్బందీగా చేపట్టేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలనిజిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయనంద్, అన్నదాత సుఖీభవ, స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్ మరియు నీటి వనరుల మరమ్మత్తు, పునరుద్ధరణ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

నంద్యాల కలెక్టరేట్లోని వీసీ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియ,జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ.....రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయడం జరుగుతోందని, ఈ కార్యక్రమ నిర్వహణను అధికారులు పకడ్బందీగా చేపట్టేందుకు సన్నద్ధం కావాలన్నారు. ఆగస్టు 2వ తేదీన ప్రకాశం జిల్లా దర్శిలో అన్నదాత సుఖీభవ పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు గారు ప్రారంభించడం జరుగుతుందన్నారు. మన జిల్లాలో ఈ కార్యక్రమానికి సంబంధించి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వం చేపట్టే పి4, కార్యక్రమానికి సంబంధించి మార్గదర్శకులు దారిద్రరేఖకు దిగువన ఉన్న కుటుంబాలను దత్తత తీసుకునేందుకు ముందుకు రావాలన్నారు. ఆగస్టు 15 కల్లా నిర్ణీత లక్ష్యాలను అధికమించి జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పలు అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# అంతర్జాతీయ బాక్సింగ్ విజేతలకు అభినందన

**. ఇండో నేపాల్ అంతర్జాతీయ ఇన్విటేషన్ బాక్సింగ్ టోర్నమెంట్ లో విజేతలు**

**. ఆంధ్రప్రదేశ్ కు చెందిన 11 మంది బాక్సర్లకు పతకాలు**

**. విజేతలను అభినందించిన నంద్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ, కార్యదర్శి ఫయాజ్.**



**ఇండో నేపాల్ అంతర్జాతీయ బాక్సింగ్ టోర్నమెంట్ విజేతలతో నంద్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ, కార్యదర్శి ఫయాజ్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేశుల నాగరాజు తదితరులు.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జులై 31:** జూలై 24 నుండి 28వ తేదీ వరకు నేపాల్ లోని పోఖారాలో జరిగిన ఐదవ ఇండో-నేపాల్ అంతర్జాతీయ ఆహ్వాన బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన 11 మంది బాక్సర్లు వివిధ వెయిట్ కేటగిరీలలో బంగారు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా నంద్యాల క్రీడా సమాఖ్య కార్యాలయంలో జరిగిన అభినందన కార్యక్రమంలో నంద్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ జి. రవికృష్ణ, ప్రధాన కార్యదర్శి ఫయాజ్ లు క్రీడాకారులను, కోచ్ ఆనంద్ ఆచారిని అభినందించి సత్కరించారు.

ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ బాక్సింగ్ లో అంతర్జాతీయ పోటీలలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన క్రీడాకారులు విజేతలుగా నిలిచి పతకాలు సాధించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించి రాష్ట్రానికి పేరు తీసుకురావాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు విజేతలుగా నిలవడంలో విశేష కృషిచేసిన బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి ఫయాజ్, కోచ్ ఆనందాచారి లను ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి ఫయాజ్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో బాక్సింగ్ క్రీడ అభివృద్ధికి, విద్యార్థులలో,యువతలో బాక్సింగ్ క్రీడ పట్ల ఆసక్తి పెంచడానికి శిక్షణ శిబిరాలు, టోర్నమెంట్లు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి ఫయాజ్,నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేశుల నాగరాజు,కళారాధన నిర్వాహక కార్యదర్శి రంగనాథ్, నంద్యాల జోన్ బాక్సింగ్ ఇంచార్జ్ సర్దార్ ఖాన్, షానవాజ్, పతకాలు సాధించిన క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు..పతకాలు సాధించిన క్రీడాకారులు: మహేష్,వంశీ, జగదీష్, ప్రసాద్ నాయక్,తిరుమలేష్ సీనియర్ విభాగంలో, జూనియర్ విభాగం లో జస్వంత్ గౌడ్,విష్ణు,సిధార్థ, సబ్ జూనియర్ విభాగంలో చరణ్ తేజ్ రెడ్డి, కళ్యాణ్ కృష్ణ, తోషన్ నాయుడు వివిధ వెయిట్ కేటగిరిలలో విజేతలుగా నిలిచారు.

# ఆగస్టు 2 న అన్నదాత సుఖీభవ పథకం.

**అన్నదాత సుఖీభవ కింద జిల్లాలో 2.07 లక్షల మంది రైతులకు లబ్ధి.**

**రైతులందరూ ఈకేవైసీ చేయించుకోవాలి. -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**






**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జులై 31:** ప్రభుత్వం ఆగస్టు 2,వ తేదీన అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు.

గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అమరావతి సచివాలయం నుంచి అన్నదాత సుఖీభవ పథకం అమలుపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నంద్యాల కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీసి లో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జిల్లా వ్యవసాయశాఖ అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ.... ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఆగస్టు 2వ తేదీ అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ పథకానికి సంబంధించి నంద్యాల జిల్లాలో 2.07 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద మొదటి విడతలో 5వేలు, కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం కింద 2వేలు, మొత్తం కలిపి ఒక్కొక్క రైతుకు 7000 రూపాయలు రైతుల ఖాతాలకు జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకానికి సంబంధించి రైతుల నుంచి ఎటువంటి వ్యతిరేకత తలెత్తకుండా వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.

జిల్లాలోని వివిధ మండలాలలో ఇంకను ఈకెవైసి పెండింగ్ ఉన్న రైతులందరినీ వెంటనే ఈకే వేసి పూర్తి చేయించాలన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్నదాత సుఖీభవ పథకాన్ని వ్యవసాయ శాఖ అధికారులు సీరియస్ గా తీసుకొని విజయవంతం చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు.

జిల్లాలో వరి పంటలకు సంబంధించి రైతులందరూ పంటల బీమా ఆగస్టు 15 తేదీ లోపల మీ దగ్గరలోని రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రీమియం చెల్లించి పంటల బీమా చేయించుకోవాలన్నారు.

## శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలో ఘనంగా

# ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం.








**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూలై 31:** శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల నందు గురువారం నాడు ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ కె. శ్రీనివాసరావు ఏం. డి, డిపార్ట్మెంట్ ఆఫ్ క్లినికల్ మైక్రోబయాలజీ (గవర్నమెంట్ మెడికల్ కాలేజ్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నంద్యాల), డాక్టర్ శాంతి మరియు కళాశాల డైరెక్టర్ జి .హేమంత్ రెడ్డి, ప్రోగ్రామ్ నిర్వహణ కర్త ఎం. ఇంతియాజ్ అహ్మద్, కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థులలో హెపటైటిస్ మీద అవగాహన కలిగించడానికి నిర్వహించారు. డాక్టర్ కె. శ్రీనివాస రావు హెపటైటిస్ మీద విద్యార్థులకు అవగాహన కలిగించారు.

ముఖ్యఅతిథి డాక్టర్ కె. శ్రీనివాస రావు మాట్లాడుతూ.. ఈ హెపటైటిస్ మీద మీకు అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశం,మీలో అవగాహన కల్పిస్తే మీ నుండి మీ కుటుంబం మరియు ఎందరో హెపటైటిస్ బారిన పడకుండా మనం కాపాడిన వాళ్ళం అవుతాం, హెపటైటిస్ బారిన పడడానికి సరైన అవగాహన లేకపోవడమే కారణం. హెపటైటిస్ లో హెపటైటిస్ బి మరియు సి అని ఉంటాయి,ఇవి రక్తపరీక్ష నిర్వహించినప్పుడు పాజిటివ్ లేదా నెగటివ్ అనేది తెలుస్తుంది.ఇది ముందే రాకుండా అరికట్టడానికి వాక్సిన్



తీసుకోవచ్చు,

మేము మా టీమ్ వారు అందరూ కలిసి వీటికి ట్రీట్మెంట్ అందజేస్తాం అలాగే మేం ఏ సమయంలో అయిన అందుబాటులో ఉంటాము,గత సంవత్సరం 2024 నంద్యాలలో హెచ్ బి వి=1.90%, హెచ్ సి వి=0.17% గా నమోదు అయ్యాయి, మన రాష్ట్రంలో కంటే మన జిల్లాలోనే ఎక్కువగా నమోదయ్యాయి దీనికి ముఖ్య కారణం ప్రజలలో అవగాహన లేకపోవడమే, ఒకవేళ అవగాహన ఉండి పరీక్ష చేయించుకున్న వాళ్లు పాజిటివ్ వస్తే కంగారు పడిపోయి అనారోగ్యానికి గురవుతున్నారు, పాజిటివ్ వస్తే ఎక్కువగా కంగారు పడాల్సిన అవసరం లేదు దానికి ట్రీట్మెంట్ తీసుకుంటే సరిపోతుంది, ఒకవేళ నెగిటివ్ వస్తే భవిష్యత్తులో రాకుండా ఉండడానికి వ్యాక్సిన్ తీసుకోవాలి.

హెపటైటిస్ మీద పరీక్షలు నిర్వహించడానికి మా దగ్గర అన్ని సదుపాయాలు ఉన్నాయి, మేము ప్రతి ఒక్కరికి ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తున్నాము, మేము ఈ కార్యక్రమాలు నిర్వహించడానికి మాకు సదుపాయాలు ,సహకారం అందిస్తుంది. మన దేశం మొత్తం మీద 38,762 మంది లివర్ క్యాన్సర్ హెబటైటిస్ బారిన బడి కేవలం 750 మంది మాత్రమే కోలుకున్నారు, ఇందుకు వారందరికీ సరైన అవగాహన లేకపోవడం ముఖ్య కారణం ఇలా అందరూ చనిపోకుండా వారిలో సరైన అవగాహన కల్పించడానికె మా ఈ చిన్న ప్రయత్నం.

ఈ విధంగా డాక్టర్ కె. శ్రీనివాస రావు కళాశాల విద్యార్థులకు ఎంతో చక్కగా అవగాహన కల్పించారు. విద్యార్థులు ఈ హెపటైటిస్ మీద వారికి ఉన్న సందేహాలు డాక్టర్ కె. శ్రీనివాస రావు ని అడి,వారు విద్యార్థులలో సరైన అవగాహన కల్పించారు.

కళాశాల డైరెక్టర్ జి. హేమంత్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా డాక్టర్ కె. శ్రీనివాస రావు మా విద్యార్థులలో అవగాహన కల్పించడానికి ఇక్కడికి వచ్చినందుకు వారికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు, అలాగే ఈ అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించడానికి ముఖ్య ఉద్దేశం మీలో అవగాహన కల్పించడమే, ఒక విద్యార్థి అవగాహనతో ఉంటే వారి కుటుంబం అలాగే వారి చుట్టూ ఉన్న వారు అందరూ అవగాహనతో ఉండి ఈ హెపటైటిస్ బారిన పడకుండా ఉంటారని వీటి గురించి అందరికీ తెలియజేసి ఈ హెపటైటిస్ కి వ్యాక్సిన్ తీసుకొని జాగ్రత్తగా ఉండాలి అని తెలియజేశారు.

చివరగా ఈ కార్యక్రమాన్ని జాతీయగీయ ఆలాపనతో ముగించారు.

# జిల్లాకు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ సభ్యులు బి.పద్మావతి రాక.

**బాలల హక్కులు, బాల్య వివాహాలపై సంబంధిత అధికారులతో కలెక్టరేట్లో సమీక్ష.**

**స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి వి.లీలావతి దేవి.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై, 31:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యులు బి.పద్మావతి జిల్లాలో విచ్చేయనున్నట్లు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి వి.లీలావతి దేవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆగస్టు 1న మధ్యాహ్నం రెండు గంటలకు కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో బాలల హక్కులు, బాల్య వివాహాలపై గిరిజన, బీసీ, సాంఘిక వసతి గృహ అధికారులు, సహాయ వసతి గృహ అధికారులు, సిడిపిఓలు, డిసిపిఓ, డిసిపియూ సిబ్బంది, వన్ స్టాప్ సెంటర్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహిస్తారని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఒక రైతు నుండి ఆర్ ఓ ఆర్

# సవరణకు 50,000 డిమాండ్.

**అవినీతి చేపలు పట్టుకుని ఏసీబీ అధికారులు.**



**ఆంధ్ర ప్రగతి మహానంది జూలై 31:** రైట్స్ ఆఫ్ రికార్డ్స్ / ఆర్ ఓ ఆర్ కేసు సవరణ లో భాగంగా 50 వేల రూపాయలు డిమాండ్ చేసినట్లు విశ్వాసనీయ సమాచారం. కర్నూలు ఉమ్మడి జిల్లాలోని జూపాడు బంగ్లా కు చెందిన రైతు ఈశ్వరయ్యకు చెందిన ఒక ఎకరం భూమి ఇతరుల పేరుపై నమోదు అయి ఉండడంతో దానిని తొలగించి యధా స్థానంలో ఉంచడానికి ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ రమేష్ 50వేల రూపాయలు డిమాండ్ చేయడంతో అంత ఇచ్చుకోలేనని 40 వేల రూపాయలకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తుంది. ఇందులో భాగంగానే లంచం /బ్రిబ్ అమౌంట్ ఇవ్వడం ఇష్టం లేక కర్నూలులోని ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. దీంతో ఏసిబి అధికారులు రంగంలోనికి దిగి పథకం ప్రకారం ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ రమేష్ కు లంచం/ బ్రిబ్ అమౌంట్ రూపంలో ఇస్తుండగా గురువారం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు ఏసీబీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ మొత్తం వ్యవహారంలో మండల తాసిల్దార్ మరియు ఆర్డీవో తో పాటు ఎవరెవరు ఏ ఏ స్థాయిలో ఉన్న అధికారులు భాగస్వామ్యం కలిగి ఉన్నారు. క్రింది స్థాయి నుండి పై స్థాయి వరకు ఏం జరిగింది ఎందుకు జరిగింది అనేదానిపై విచారణ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఇలాంటి కేసులు ఏమైనా ఉన్నాయా వాటి పురోగతి ఏ విధంగా ఉంది అనేదానిపై కూడా ఆరా తీస్తున్నట్లు సమాచారం. నందికొట్కూరు మరియు ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని వివిధ మండలాల్లో ఇలాంటి కేసులు ఎన్ని ఉన్నాయి ,ఎందుకు పరిష్కారం కాలేదు ఎందుకు నానబెడుతున్నారు. అనేదానిపై కూడా విచారణ చేపట్టినట్లు తెలుస్తుంది. ఈ దాడుల్లో ఉమ్మడి కర్నూలు జిల్లా ఎసిబి డిఎస్పి సోమన్న, సీఐ కృష్ణయ్య, ఎస్ ఐ సుబ్బరాయుడు తో పాటు పలువురు ఎసిబి సిబ్బంది పాల్గొన్నారు. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు బహిర్గతం కావాల్సి ఉంది.

## స్వాతంత్ర్య సమరయోధులు (వీరులలో అగ్రుడు)

# ఉద్దమ్ సింగ్ సేవలు చిరస్మరణీయం.

**సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.**



**ఆంధ్ర ప్రగతి డోన్ జూలై 31:** జూలై 31 మన భారత స్వాతంత్ర్య సమరయోధుడు (వీరులలో అగ్రుడు) ఉద్దమ్ సింగ్ వర్ధంతి సందర్భంగాడోన్ పట్టణంలో సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి ఆద్వర్యంలో మన భారత స్వాతంత్ర్య సమరయోధుడు వీరులలో అగ్రుడు ఉద్దమ్ సింగ్ వర్ధంతి ని పురస్కరించుకొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళు ళ్ళ అర్పించారు వారిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ... మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారు.

## అబార్షన్ చేసి మహిళా మృతికి కారకరులైన ఆర్ఎంపి వైద్యురాలు గీత రాణిని

# కఠినంగా శిక్షించాలి.



**ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు జులై 31:** ఓ మహిళకు అబార్షన్ చేసి మృతికి కారకురువైన ఆర్.ఎం.పి వైద్యురాలు గీతారాణిని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సిపిఎం నాయకులు పీ,పక్కిరి సాహెబ్ డిమాండ్ చేశారు.పట్టణంలో ఆర్ఎంపి వైద్యురాలు అనుమతులు లేకుండా వైద్యురాలుగా చలామణి అవుతున్న గీతరాన్ని జిల్లా వైద్య అధికారులు విచారణ చేసి కఠినంగా శిక్షించాలని, మంగళవారం రోజు పగిడాల మండలం బీరవోలు గ్రామానికి చెందిన గుజ్జుల శ్రావణి నాలుగు నెలల గర్భిణి లింగ నిర్ధారణ పరీక్షలు చేసి ఆడపిల్ల అని బాధితురాలు కి చెప్పడం వైద్య చట్టం విడ్డూరమని ఆయన అన్నారు. ఆర్.ఎం.పి వైద్యురాలు గతంలో కూడా అనేక మంది మహిళలకు ఇదేవిధంగాచేస్తూ అబార్షన్ కు 40 వేల నుండి 50 వేలు తీసుకుంటూ మహిళల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని ఆయన తెలిపారు, వైద్య అధికారులు మామూలు మత్తులో జోగుతూ ఆర్ఎంపీల వైద్య చికిత్స చేస్తున్న కేంద్రాలను ఎప్పటికప్పుడు తనిఖీ నిర్వహించకపోవడం శోచనీయమన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి మహిళా మృతికి కారకరులైన ఆర్.ఎం.పి గీతారాణిని వెంటనే అరెస్టు చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని వారు కోరారు.

## సరోగసి పేరుతో సృష్టిలో మోసాలు

### రిమాండ్ రిపోర్టులో వెల్లడించిన పోలీసులు

హైదరాబాద్,**జూలై 31ఆంధ్ర ప్రగతి** సృష్టి యూనివర్సల్ ఫెర్టిలిటీ సెంటర్ ముసుగులో దారుణాలు సాగించిన డాక్టర్ నమ్రత కేసులో అనేక అక్రమాలు వెలుగు చూస్తున్నాయి. ఐవిఎఫ్ కోసం వచ్చిన వారిని సరోగసీ వైపు దారిమళ్లించి లక్షలు దండుకున్నట్లు గుర్తించారు. నమ్రతను 5 రోజుల పోలీసు కస్టడీకి కోర్టు అనుమతించిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించిన కీలక అంశాలను పోలీసులు రిమాండ్ రిపోర్టులో వెల్లడించారు. సరోగసీ చేయకపోయినా చేసినట్లు నమ్మించి పలువురు దంపతులను మోసం చేశారని.. ఈ విషయాన్ని డాక్టర్ నమ్రత అంగీకరించారని పేర్కొన్నారు. రాజస్థాన్ దంపతులనూ సరోగసీ విషయంలోనూ నమ్రత మోసం చేశారు. వాళ్లు డీఎన్ఏ పరీక్షల నివేదికలు కావాలని అడగడంతో.. విషయం బయట పడుతుందని తప్పించుకున్నారు. కొన్ని రోజుల సమయం ఇస్తే తప్పును సరిదిద్దుతామని వారికి చెప్పారు. వినకపోవడంతో తన కుమారుడితో రాజస్థాన్ దంపతుల్ని బెదిరించారు. సరోగసీ పేరుతో 'సృష్టి'సెంటర్ చాలా మోసాలు చేసింది. ఐవీఎఫ్ కోసం వచ్చే వారిని సరోగసీ వైపు మళ్లించి డబ్బులు దోచుకున్నారు. ఏపీలో కొంతమంది ఏఎన్ఎంల సహాయం కూడా తీసుకున్నారు. గాంధీ ఆస్పత్రి అనస్థీషియన్ డాక్టర్ సదానందం వీరికి పూర్తిస్థాయిలో సహకరించారని పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు.

------ం

## స్పీకర్‌కు సుప్రీం సూచనలు మాత్రమే చేసింది

### గతంలో ఫిరాయింపులను మరచిన బిఆర్ఎస్

### మీడియా సమావేశంలో మండపడ్డ అద్దంకి

హైదరాబాద్,**జూలై 31ఆంధ్ర ప్రగతి** ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ అధికారాలను సుప్రీంకోర్టు ప్రశ్నించలేదని, కేవలం సూచనలు మాత్రమే చేసిందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. దీనిపై ఎవరికి వారు వక్ర భాష్యాలు చెబుతున్నారని అన్నారు. సీఎల్పీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. సభాహక్కులు కాపాడేది కేవలం స్పీకర్ మాత్రమేనని సుప్రీంకోర్టు తేల్చి చెప్పిందన్నారు. తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందంటూ భారత రాష్ట్ర సమితి నాయకులు తెలివి తక్కువగా మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. గతంలో వారు చేసిన ఫిరాయింపుల గురించి మాట్లాడాలని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు ముందు సుప్రీంకోర్టు తీర్పును చదవాలి. అధికారంలో ఉన్నప్పుడు పార్టీలను తమ పార్టీలో విలీనం చేసుకున్న చరిత్ర కేసీఆర్‌ది. అధికారంలో ఉన్న పదేళ్లు వారు రాజ్యాంగాన్ని తుంగలో తొక్కింది వారే. సీఎల్పీ నేతగా ఒక దళిత నేత ఉంటే సహించలేక కేసీఆర్ కాంగ్రెస్ శాసనసభాపక్షాన్ని విలీనం చేసుకున్నారు. కమ్యూనిస్టు పార్టీల అంతం చూడాలని కేసీఆర్ ప్రయత్నించారు. మేం ఆ పార్టీతో పొత్తు పెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని బతికించాం అన్నారు. గతంలో అక్రమాలకు పాల్పడి సమర్థించుకోవడం బిఆర్ఎస్ నేతలకే దక్కిందని అన్నారు. ప్రతిపక్ష హోదా ఉన్నా అసెంబ్లీకి రాని కేసీఆర్‌పై మేం కోర్టుకు వెళ్లాలా? కేసీఆర్ అసెంబ్లీకి రాకపోవడంపై స్పీకర్ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాంఅని అద్దంకి దయాకర్ అన్నారు. ఇలాంటి వారు చట్టాల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.

## రోహింగ్యాలు చొరబాటుదారులా..శరణార్థులా?

### కేంద్రాన్ని ప్రశ్నించిన సుప్రీం ధర్మాసనం



న్యూఢిల్లీ,**జూలై 31ఆంధ్ర ప్రగతి** రోహింగ్యాల విషయమై కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆసక్తికర ప్రశ్నలు అడిగింది. రోహింగ్యాల విషయంలో దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం విచారణ చేపట్టింది. రోహింగ్యాలను శరణార్థులుగా ప్రకటించేందుకు అర్హులేనా? అని ప్రశ్నించిన సుప్రీంకోర్టు.. అసలు రోహింగ్యాలు చొరబాటుదారులో.. శరణార్థులో తేల్చాలని ఆదేశించింది. ఒకవేళ రోహింగ్యాలు చొరబాటుదారులైతే బహిష్కరిస్తున్నారా? అని కేంద్రాన్ని సూటిగా ప్రశ్నించింది. అంతేకాదు, రోహింగ్యాల బహిష్కరణకు కేంద్రం, రాష్ట్రాలు తీసుకున్న చర్యలేంటని కూడా అత్యున్నత న్యాయస్థానం కేంద్రాన్ని కోరింది.

న్యాయమూర్తులు సూర్యకాంత్, దీపంకర్ దత్తా ఇంకా ఎన్.కోటీశ్వర్ సింగ్ లతో కూడిన బెంచ్ ఈ అంశంపై విచారణ జరిపింది. రోహింగ్యాలు చొరబాటుదారులో.. శరణార్థులో తేలాక ఇతర సమస్యలు, పర్యవసానాల గురించి మాట్లాడవచ్చని అభిప్రాయపడింది. ఒకవేళ రోహింగ్యాలు శరణార్థులుగా ప్రకటిస్తే, వారికి ఏ రక్షణలు లేదా హక్కులు ఉన్నాయో చెప్పాలని బెంచ్ ప్రశ్నించింది. అక్రమ వలసదారులైతే, వారిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బహిష్కరించే చర్య సరైనదేనా? వారిని నిరవధికంగా నిర్బంధించడం లేదా బెయిల్‌పై విడుదల చేయవచ్చా.. అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. రోహింగ్యాల నిర్బంధమే కీలక అంశమని పిటిషనర్ల తరఫున న్యాయవాది న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. వాదనలు విన్న ధర్మాసనం.. రోహింగ్యాలకు సంబంధించి దాఖలైన అనేక పిటిషన్లను మూడు విభాగాలుగా విభజించి విచారణ చేపడతామని పేర్కొంది. ప్రతి బుధవారం వీటిని విచారించేందుకు సమయాన్ని కేటాయిస్తామని పేర్కొంది. కాగా, రోహింగ్యాలు దేశంలో 12 రాష్ట్రాల్లో నివసిస్తున్నట్లు- కేంద్ర ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. తెలంగాణ, ఢిల్లీ, యూపీ, వెస్ట్ బెంగాల్, తమిళనాడులో అధికంగా, మరికొన్ని రాష్ట్రాల్లో తక్కువగా రోహింగ్యాలు ఉన్నట్టు- సమాచారం.ం

## జగన్ పర్యటనలో తోపులాట

### చేయివిరిగిన కానిస్టేబుల్



నెల్లూరు,**జూలై 31ఆంధ్ర ప్రగతి**: వైకాపా అధ్యక్షుడు జగన్ నెల్లూరు పర్యటనలో తోపులాట జరిగింది. జైలులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని పరామర్శించిన తర్వాత మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటికి వెళ్తున్న సమయంలో వైకాపా కార్యకర్తలు ఆంక్షలు ఉల్లంఘించి భారీగా ప్రధాన రహదారిపైకి చేరుకున్నారు. నగరంలోకి ప్రవేశించినప్పటి నుంచే జగన్ రెచ్చగొడుతూ తన వెనుకే రావాలని కాన్వాయ్ నుంచి కార్యకర్తలకు పిలుపునివ్వడంతో వారు పరుగులు తీశారు. పోలీసులు వారిస్తున్నా జగన్ మాత్రం రండి.. రండి.. అని పిలవడంతో తోపులాట చోటు-చేసుకుంది. ప్రసన్న కుమార్‌రెడ్డి ఇంటికి చేరే రోడ్డుపై పోలీసులు పెట్టిన బారికేడ్లను కార్యకర్తలు పక్కకు నెట్టి ఒక్కసారిగా ముందుకెళ్లారు. ఈ క్రమంలో తోపులాట జరిగింది. ఈ ఘటనలో కావలి స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ మాలకొండయ్యకు గాయాలయ్యాయి. ఓ సీఐ కిందపడిపోయారు. తోపులాటలో కానిస్టేబుల్‌పై వైకాపా కార్యకర్తలు పడిపోవడంతో ఆయన చేయి విరిగింది. దీంతో మాలకొండయ్యను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

-------------

## నూతన బ్రిడ్జి నిర్మాణం కోసం భూమి పూజ

## చేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ.



**ఆంధ్ర ప్రగతి రుద్రవరం జూలై 31:**
రుద్రవరం మండలం ఎర్రగుడిదిన్నె మరియు రుద్రవరం గ్రామాల మధ్యలో ఉన్నటువంటి నూతన బ్రిడ్జి భూమా పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నారని వైసిపి నాయకులకు అవన్నీ కనిపించడం లేదని. కావాలని మా పై బురదజల్లే మాటలు మాట్లాడుతున్నారని ఏదైనా ఉంటే ప్రజలకు ఉపయోగ పడేవి చేయాలనీ తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.

గురువారం నాడు ఎర్రగుడిదిన్నె గ్రామం నుండి రుద్రవరం వెళ్లే రూట్ కి నూతన బ్రిడ్జి కోసం ఒక కోటి 46 లక్షల రూపాయలతో భూమి పూజ చేయడం జరిగిందని. ఎర్రగుడిదిన్నె గ్రామం మాజీ వైసీపీ ఎమ్మెల్యే సొంత ఊరు అయినా అందరూ వైసిపి వాళ్లే ఉన్నా కూడా ప్రజల కోసం మేము ఈరోజు బ్రిడ్జి కట్టిస్తున్నాం. అదే మా సొంత ఊరు కొత్తపల్లె లో. వైసీపీ ప్రభుత్వంలో ఏ ఒక్క అభివృద్ధి కూడా జరగలేదు అని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. మాకు ప్రజలందరూ ఒకటేనని వైసిపి వాళు ్ళ అయినా టిడిపి వాళ్ళైనా అవసరం ఉందని వస్తే కచ్చితంగా చేస్తామని. ఆళ్లగడ్డను అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. వైసిపి నాయకులు మా పై బురదజల్లే మాటలు మాట్లాడుతున్నారు. వైసిపి మాజీ ఎమ్మెల్యేలపై లిక్కర్ కేసుల్లో జైల్ల కి తీసుకెళ్తుంటే టాపిక్ డైవర్ట్ చేయడం కోసం టిడిపి ప్రభుత్వంపై బురద జల్లే మాటలు మాట్లాడుతున్నారు. అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.వైసీపీ నాయకులు మాకు జగన్మోహన్ రెడ్డి ఒకటే చెప్పారు చంద్రబాబును తిట్టండి అంటూ అదే చేస్తున్నారు తప్ప. సంవత్సరం టైమ్ లోనే ఎంత అభివృద్ధి చేశాం అనేది ఎవరూ చూడడం లేదని ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను నెరవేరుస్తున్నారని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.టిడిపి అంటేనే భూమా కుటుంబమని. మేము గెలిస్తే ప్రజలందరికీ న్యాయం జరుగుతుందనే ఉద్దేశంతో మమల్ని గెలిపించిన ప్రజలందరికీ న్యాయం చేస్తానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.

ఎర్రగుడిదీన్నే అయినా కొత్తపల్లి అయినా ఆళ్లగడ్డ తాలూకాలో ఎక్కడైనా సరే ఎవరైనా సరే ఏ సమస్య ఉన్న నన్ను అడగండి నేను చేస్తానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రజలకు భరోసా ఇచ్చారు.

## దేశ ప్రయోజనాలపై రాజీపడేది లేదు

### ట్రంప్ వాణిజ్య సుంకాలపై పీయూష్ గోయల్ -లోక్‌సభలో ప్రకటించిన కేంద్రమంత్రి



న్యూఢిల్లీ,**జూలై 31ఆంధ్ర ప్రగతి**
దేశ ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోనున్నట్లు- వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. ఆగస్టు 1 నుంచి భారత వస్తువులపై 25శాతం టారిఫ్ విధిస్తున్నట్లు- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపై.. లోక్‌సభలో పీయూష్ గోయల్ మాట్లాడారు.ఈ టారిఫ్ ప్రభావాలను ప్రభుత్వం అధ్యయనం చేస్తోందన్నారు. భారత ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం అని స్పష్టం చేశారు.గత కొన్ని నెలలుగా భారత్-అమెరికా రెండు దేశాలు సమతుల్య, పరస్పర ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుపుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం రైతులు, చిన్న వ్యాపారులు, ఎంఎంఈలు వంటి వర్గాల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యతగా భావిస్తోందని గోయల్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై అనూహ్యంగా భారీ టారిఫ్ బాంబు విసిరారు. భారత దిగుమతులపై ఏకంగా 25 శాతం సుంకాలు బాదారు. అంతేగాక వీటికి అదనంగా రష్యాతో వర్తకం చేస్తున్నందుకు భారత్‌పై ప్రత్యేకంగా జరిమానా కూడా విధించనున్నట్టు- పేర్కొన్నారు. ఆ మొత్తం ఎంతన్నది పేర్కొనలేదు. ఈ నిర్ణయాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తాయని ప్రకటించారు. తన సోషల్ మీడియా హ్యాండిల్ 'ట్రూత్ సోషల్'లో బుధవారం ఈ మేరకు ఆయన పలు పోస్టులు పెట్టారు. అమెరికాతో భారత వర్తక విధానాలు, నిబంధనలను అత్యంత దారుణమైనవిగా అభివర్ణించారు. భారత్ మా మిత్ర దేశమే. కానీ వర్తక, వాణిజ్య సంబంధాల విషయంలో ఆ దేశంతో అంతా సజావుగా లేదు. అమెరికాపై ప్రపంచంలోనే అత్యధిక టారిఫ్‌లు వసూలు చేస్తున్న దేశాల్లో భారత్ ఒకటి. అందుకే ఆ దేశంతో మేం భారీ స్థాయిలో వ్యాపారం చేయడం లేదు'అని రాసుకొచ్చారు. భారత్‌తో అమెరికాకు భారీ వర్తక లోటు- ఉందని గుర్తు చేశారు. రష్యా నుంచి భారీగా చమురు, ఆయుధాలు కొనుగోలు చేస్తున్నందుకే అదనంగా జరిమానా విధిస్తున్నట్టు- స్పష్టం చేశారు. 'ఉక్రెయిన్‌లో జనహననం ఆగాలని ప్రపంచమంతా ఆకాంక్షిస్తోంది. ఇలాంటి సమయంలో అందుకు పాల్పడుతున్న రష్యాతో భారత్ భారీ వాణిజ్య సంబంధాలు నెరుపుతోంది'అంటూ ఆక్షేపించారు.

## ధర్మస్థల మిస్టరీ మరణాలపై దర్యాప్తు

### పారిశుధ్య కార్మికుడి చూపిన చోట తవ్వకాలు -తాజాగా తవ్విన చోట కొన్ని అవశేషాల గుర్తింపు



బెంగళూరు,**జూలై 31ఆంధ్ర ప్రగతి**
కర్ణాటకలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం 'ధర్మస్థల' లో అనుమానస్పద మరణాల మిస్టరీపై విచారణ కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తులో కీలక ముందడుగు పడింది. శ్రీక్షేత్ర సమీపంలోని అటవీ ప్రాంతంలో కొన్ని శవాలను పూడ్చి పెట్టానని ఒకప్పటి పారిశుధ్య కార్మికుడు చూపించిన ప్రదేశాల్లో తవ్వకాలు చేపట్టింది. ఇందులో ఓ చోట గురువారం కొన్ని అవశేషాలను గుర్తించారు. ఇప్పటివరకు ఈ కేసులో బయటపడిన తొలి ఆధారం ఇదే కావడం గమనార్హం. పారిశుధ్య కార్మికుడి ఫిర్యాదు నేపథ్యంలో ఈ అనుమానాస్పద మరణాలపై రాష్ట్ర ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. గత సోమవారం నుంచి సిట్ అధికారులు.. అతడిని వెంట తీసుకెళ్లి దర్యాప్తు చేపట్టారు. నేత్రావతి నది స్నానఘట్టానికి అవతలి వైపు ఉన్న ప్రాంతం నుంచి పరిశోధన ప్రారంభించారు. మృత దేహాలను పూడ్చిపెట్టినట్లుగా మొత్తం 13 చోట్లను అతడు గుర్తించగా.. ఆ ప్రాంతాల్లో తవ్వకాలు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలోనే గురువారం ఆరో ప్రాంతంలో మానవ అవశేషాలు బయటపడ్డాయి. వాటిని ఫోరెన్సిక్ బృందం సేకరించి ల్యాబ్‌కు పంపించింది. ల్యాబ్‌లో పరీక్షించిన తర్వాతే వాటి గురించి వివరాలు తెలుస్తాయని సిట్ అధికారులు చెబుతున్నారు. దక్షిణ కన్నడ జిల్లాలో ధర్మస్థల ప్రముఖ శైవ క్షేత్రం.లో ఇటీవల మిస్టరీ మరణాలపై దేశవ్యాప్తంగా చర్చ సాగుతోంది. గతంలో అక్కడ పనిచేసి వెళ్లిపోయిన ఓ పారిశుధ్య కార్మికుడు.. ఇటీవల సంచలన ఆరోపణలు చేశాడు. 1998 నుంచి 2014 మధ్య ఇక్కడ అనేక మంది మహిళలు, యువతులు హత్యకు గురయ్యారని.. వారి మృతదేహాలను తానే పూడ్చి పెట్టానని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అవన్నీ అనుమానాస్పద రీతిలో అదృశ్యమైన వారివని, లైంగిక దాడులకు గురై చనిపోయినట్లు- అనుమానాలున్నట్లు- పేర్కొనడం అందరినీ ఉలిక్కిపడేలా చేసింది. 2014 డిసెంబరులో తమ కుటుంబంలోని ఒక యువతిని కొందరు లైంగికంగా వేధిస్తుండడంతో తాము అజ్ఞాతం
లోకి వెళ్లిపోయామని ఆ వ్యక్తి చెప్పినట్లు సమాచారం. మృతదేహాలను ఎవరు ఖననం చేయమన్నారు? వాటిని ఎవరి సహాయంతో తీసుకువెళ్లేవారు? తదితర ప్రశ్నలను సిట్ అధికారులు అడిగి అతడి నుంచి వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం దీనిపై దర్యాప్తు కొనసాగుతోంది.

## విజయ్ దేవరకొండ కేసు విచారణ -తీర్పును వాయిదా వేసిన హైకోర్టు



హైదరాబాద్,**జూలై 31ఆంధ్ర ప్రగతి**
సినీ హీరో విజయ్ దేవరకొండ దాఖలు చేసిన ఫిటిషన్‌పై గురువారం తెలంగాణ హైకోర్టు విచారణ జరిపింది. విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటిషన్ పై తీర్పు వాయిదా వేసింది. గతంలో విజయ్ దేవరకొండ ఓ మూవీ ఈవెంట్‌లో గిరిజనులను కించపరిచేలా, వారి ప్రతిష్ట దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేశారంటూ గిరిజన సంఘాల నాయకులు రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని విజయ్ దేవరకొండ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు విజయ్ తరఫు న్యాయవాది కోర్టులో ఇవాళ తన వాదనలు వినిపించారు. విజయ్ వ్యాఖ్యలు చేసిన రెండు నెలలు తరువాత గిరిజన నాయకులు ఫిర్యాదు చేశారని, ఇందులో దురుద్దేశం ఉందని ఆయన కోర్టుకు తెలిపారు. విజయ్ దేవరకొండ సామాజిక మాధ్యమాల్లో క్షమాపణ కూడా చెప్పారని హైకోర్టుకు వివరించారు. అయితే సోషల్ మీడియాలో చెప్పిన క్షమాపణలు పరిగణలోకి తీసుకోకూడదని ప్రతివాదుల తరఫు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ఇరువురి వాదనలు ముగియడంతో హైకోర్ట్ తీర్పును వాయిదా వేసింది.

# పార్లమెంటు ఆవరణలో బాలకృష్ణ సందడి

## స్పీకర్ ఓంబిర్లతో మర్యాదపూర్వక భేటీ -సమస్యలపై మనోహర్ లాల్ ఖట్టర్‌కు వినతులు

**న్యూఢిల్లీ,జూలై 31ఆంధ్ర ప్రగతి**
పార్లమెంటు ఆవరణలో నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సందడి చేశారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పార్టీ ఎంపీలతో కలిసి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో భేటీ- అయ్యారు. తన నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు వినతులు సమర్పించారు. అంతకుముందు బాలకృష్ణకు తెదేపా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తాను రోజూ పార్లమెంటుకు వచ్చేందుకు ఉపయోగించే సైకిల్‌ను చూపించారు. దీంతో బాలయ్య అక్కడ సరదాగా కాసేపు సైకిల్ నడిపారు. అనంతరం టీడీపీ ఎంపీలతో కలిసి స్పీకర్ ఓం బిర్లాను మర్యాదపూర్వకంగా కలిశారు.



స్పీకర్‌ను ఘనంగా సన్మానించి పలు రాజకీయ అంశాలపై చర్చించినట్లు సమాచారం. ఆ తరువాత కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో భేటీ- అయ్యారు. హిందూపురం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు వినతులను ఆయనకు సమర్పించారు. తెలుగు దేశం పార్టీ ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తున్న పార్టీ అని, రాష్ట్ర అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ పాటుపడుతోందని బాలకృష్ణ ఈ సందర్భంగా అన్నారు. ప్రస్తుతం డైరెక్టర్ బోయపాటి శ్రీను దర్శకత్వంలో బాలకృష్ణ అఖండ-2 మూవీలో నటిస్తున్నారు. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సింహా, లెజెండ్, అఖండ బ్లాక్ బస్టర్ చిత్రాల తర్వాత బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబోలోని 4వ చిత్రమిది. అఖండ-2 బ్లాక్ బస్టర్ మూవీ అఖండకు సీక్వెల్. కాగా, ఈ సినిమా సెప్టెంబర్ 25న విడుదల కానున్నట్లు- సమాచారం.

# రైల్వేలపై సమాచారహక్కు చట్టం కింద ఆరా

## విభజన చట్టం ప్రకారం కాజీపేట రైల్వే కోచ్ -ఎపికి విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటు

**హైదరాబాద్,జూలై 31ఆంధ్ర ప్రగతి**
సమాచార హక్కు కింద అడిగిన ప్రశ్నకు రైల్వే మంత్రిత్వ శాఖ నుంచి సమాధానం వచ్చింది. ఏపీ తెలంగాణ రెండు రాష్ట్రాలుగా విడిపోయి దాదాపు దశాబ్దకాలం దాటేసింది. ఈ క్రమంలో రెండు రాష్ట్రాలకు ఏం దక్కింది అనే ప్రశ్నకు రైల్వేల నుంచి వివరణ వచ్చింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం అమలులో భాగంగా.. రైల్వే మంత్రిత్వ శాఖ విశాఖపట్నంలో రైల్వే జోన్ ఏర్పాటు- చేస్తోందని వెల్లడించింది. ఇదే క్రమంలో తెలంగాణలోని కాజీపేటలో రైల్వే కేచ్ ఫ్యాక్టరీని అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు- బదులిచ్చింది. దీనికి తోడు ఏపీ రాజధాని అమరావతిని ఇతర ప్రాంతాలతో కలిపేందుకు రైల్వే స్టేషన్లను నిర్మించనున్నట్లు- ప్రకటించింది. ఈ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు స్టార్ట్ అయినట్లు- రైల్వే శాఖ వెల్లడించింది.




రైల్వే బోర్డు జాయింట్ డైరెక్టర్ సునీల్ ప్రభాత్ వివరాలను అందిస్తూ.. చట్టంలోని మౌలిక సదుపాయాలకు సంబంధించిన షెడ్యూల్ 13లోని 8, 10 ,11 అంశాలు మంత్రిత్వ శాఖకు సంబంధించినవని.. ఈ ప్రాజెక్టుల అమలు ప్రస్తుతం వివిధ దశల్లో ఉందని స్పష్టం చేశారు. షెడ్యూల్ లోని 8వ అంశం కింద కొత్తగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రధాని మోదీ జనవరి 8న శంకుస్థాపన చేశారు. భవనాల నిర్మాణానికి టెండర్లు కూడా పిలవబడ్డాయి. షెడ్యూల్ లోని 10వ అంశం కింద వివిధ రకాల ఆధునిక రైల్వే స్టాక్‌లను తయారు చేసి నిర్వహించగల సామర్థ్యం గల రైలు తయారీ యూనిట్‌ను తెలంగాణలోని కాజీపేటలో అభివృద్ధి చేయాలని భారతీయ రైల్వే ఎ÷-లాన్ చేసింది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ అనుమతి మంజూరై రైల్ వికాస్ నిగమన్ లిమి-టె-డ్ కి అప్పగించబడింది. ఇక షెడ్యూల్ లోని 11వ అంశం కింద ఏపీ కొత్త రాజధాని అమరావతికి ప్రత్యక్ష రైలు కనెక్టివిటీ-ని అందించాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా ఎర్రుపాలెం-నంబూరు వయా అమరావతి అనే 56.53 కిలోమీటర్ల కొత్త లైన్ మంజూరు చేయబడింది.

# పాక్‌ను చేరదీస్తున్న ట్రంప్

## పాక్‌తో కలసి చమురు నిల్వాల అభివృద్ధి
## -పాక్ ఎప్పటికైనా భారత్‌కు చమురు విక్రయించగలదని వ్యాఖ్య

**వాషింగ్టన్,జూలై 31ఆంధ్ర ప్రగతి**
భారత్‌పై కత్తికట్టిన ట్రంప్ పాక్‌ను దువ్వే ప్రయత్నంలో ఉన్నారు. పాకిస్తాన్ తో కలిసి చమురు నిల్వలను అభివృద్ధి చేయడానికి పనిచేస్తామని ప్రకటించారు. అంతేకాకుండా పాకిస్తాన్ ఏదో ఒక రోజు భారతదేశానికి చమురు అమ్మవచ్చని పేర్కొన్నారు. పాకిస్తాన్ తో మేము ఇప్పుడే ఒక ఒప్పందాన్ని చేసుకున్నాం. దీని ద్వారా పాకిస్తాన్, యునైటెడ్ స్టేట్స్ వారి భారీ చమురు నిల్వలను అభివృద్ధి చేయడానికి కలిసి పనిచేస్తాయి. ఈ భాగస్వామ్యానికి నాయకత్వం వహించే చమురు కంపెనీని మేము ఎంచుకునే పక్రియలో ఉన్నాము. బహుశా వారు ఏదో ఒక రోజు భారతదేశానికి చమురు అమ్మే అవకాశం ఉందని ట్రంప్ ట్రూత్ సోషల్‌లో ఒక పోస్ట్‌లో పేర్కొన్నారు. భారతదేశంపై 25శాతం సుంకం, భారత్, రష్యన్ సైనిక పరికరాలు, ఇంధన కొనుగోలుపై అదనపు జరిమానా ప్రకటించిన కొన్ని గంటల తర్వాత ట్రంప్ ఈ పోస్ట్ చేశారు. వాణిజ్య ఒప్పందం కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈసందర్భంగా భవిష్యత్తులో భారత్‌కు పాక్ చమురు విక్రయించవచ్చని వ్యాఖ్యానించారు. భారత దిగుమతులపై 25శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించిన కొన్ని గంటల్లోనే ట్రంప్ ఈ వ్యాఖ్యలు



చేశారు. అమెరికా, పాక్‌ల మధ్య ఒక వాణిజ్య ఒప్పందం కుదిరిందని తెలిపారు. ఈ ఒప్పందంలో భాగంగా ఇరుదేశాలు చమురు నిల్వలను పెంచుకోవడంలో కలిసి పనిచేస్తాయన్నారు. అందుకోసం ఒక మంచి చమురు కంపెనీని ఎంచుకునే పక్రియలో ఉన్నామన్నారు. దీని కారణంగా భవిష్యత్తులో భారత్‌కు పాక్ చమురు విక్రయించొచ్చు అని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఇది చర్చనీయాంశంగా మారింది. ఇక, వాణిజ్య ఒప్పందాలకు సంబంధించి అనేక దేశాల నాయకులతో మాట్లాడానని ట్రంప్ పేర్కొన్నారు. వారంతా యూఎస్‌ను సంతోషపెట్టాలని చూస్తున్నారన్నారు. అదేవిధంగా మరికొన్ని దేశాలు సుంకాల తగ్గింపు కోసం ప్రతిపాదనలు చేస్తున్నాయని తెలిపారు. ఇవన్నీ వాణిజ్య లోటును తగ్గించడంలో సహాయపడతాయన్నారు. ఈ ఒప్పందంపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ స్పందిస్తూ.. ట్రంప్‌నకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఒప్పందం భవిష్యత్తులో తమ భాగస్వామ్యం కొనసాగేందుకు ఉపయోగ పడుతుందన్నారు.టారిఫ్‌లు ప్రకటించిన అనంతరం ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ.. సుంకాలపై భారత్‌తో ఇంకా చర్చలు జరుపుతున్నామన్నారు. ఈసందర్భంగా మరోసారి బ్రిక్స్‌ను ప్రస్తావించారు. యూఎస్‌కు వ్యతిరేకంగా, డాలర్‌ను అణగదొక్కాలని బ్రిక్స్ దేశాలు చూస్తున్నాయని ఆరోపించారు. భారత్ కూడా ఆ కూటమిలో భాగమేనన్నారు. కానీ, అది జరగనివ్వనని స్పష్టంచేశారు. భారత ప్రధాని మోదీ తనకు మంచి స్నేహితుడని ఉద్ఘాటించారు. అయితే, వారు పెద్దఎత్తున సుంకాలు విధిస్తున్నారని ప్రస్తుతం వాటిని తగ్గించేందుకు ఆ దేశం సిద్ధమైందని పేర్కొన్నారు. మరోవైపు ట్రంప్ ప్రకటించిన సుంకాల ప్రభావంపై అధ్యయనం చేస్తున్నట్లు- భారత్ తెలిపింది. జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.

# పుస్తకం లాంటిదే మన జీవితం !

(ఆధ్యాత్మిక చింతన)

**తిరుమల,జూలై 31ఆంధ్ర ప్రగతి**
కొత్త పుస్తకంలో అన్ని పుటలూ ఖాళీగానే ఉంటాయి. ప్రతి పుటా ఓ తెరిచిన పుస్తకమే. ఓ పుటలో పిచ్చి గీతలు గీసినా, లేక స్ఫూర్తినిచ్చే కథనాలు రాసినా అది ఆ పుస్తకంలో భాగం మాత్రమే. దాన్ని వదిలి మరో పుట తిప్పితే మరకలు లేని వర్తమానం స్వాగతం పలుకుతుంది. తెలిసో తెలియకో గత తప్పిదాల అనుభవం రెండో భాగాన్ని అర్థవంతంగా మలచుకోవడానికి ప్రేరణ కావాలి. దీన్ని జీవితానికి అన్వయిస్తే పుస్తకంలోని ప్రతి పుటా మన జీవితంలో ఓరోజు వంటిది. ప్రతి సూర్యోదయం మనకు



ఆ రోజు సద్వినియోగమో దుర్వినియోగమో అయ్యేందుకు అవకాశం కల్పిస్తూనే ఉంటుంది. మునుపటి అనుభవంతో భవిష్యత్తుకు మార్గం చూపే వాక్యాలు వర్తమానంలోనే రాసుకోవాలి. ఇదంతా కూడా పాజిటివ్ దృక్పథం అలవర్చుకుంటేనే సాధ్యం అవుతుంది. నెగెటివ్ థాట్స్‌కు దూరంగా ఉండాలి. అలా ఉంటేనే మన అవయవాలు సరిగా పనిచేస్తాయి. లేకుంటా వాటిపై ప్రభావం పడి అవి పనిచేయకుండా చచ్చుపడతాయి. మన శరీరంలోకి వెళ్లిన ఆహారం 24 గంటల్లో... మలినంగా బయటికి వెళ్లిపోవాలి. లేకపోతే ఆ మలినాలు జబ్బులకు కారణం అవుతాయి. శరీరంలోకి వెళ్లిన గాలి ఒక నిముషంలోగా బయటికి వెళ్లిపోవాలి లేకపోతే మనం రోగ గ్రస్థులం అవుతాం. మరి మనలోకి చేరిన కోపం, అసూయ, ద్వేషం, మోసం... ఇలాంటివన్నీ సంవత్సరాలుగా మనలోనే ఉంటే... ఏమౌతుందో తెలుసా... మనం నిత్య రోగగ్రస్తులుగా అవుతాం. నెగెటివ్ ఎనర్జీతో నిత్యం మరణిస్తున్నామన్న చేదు నిజాన్ని త్వరగా గ్రహించాలి. మనలో చేరి బయటికి వెళ్లిపోకుండా తిష్ట వేసుకొని... మన జీవితాల్ని మృతప్రాయం చేస్తున్న కోపాన్ని, ఒత్తిడిని, ద్వేషాన్ని, బద్ధకాన్ని, అనారోగ్యాన్ని ప్రతి రోజూ ధ్యానం, యోగ చెయ్యడం ద్వారా ప్రాణశక్తిని ఎక్కువగా పొందగలం.

# తిరుమలలో రీల్స్ చేస్తే కఠిన చర్యలు

## హెచ్చరించిన టిటిడి అధికారులు



**తిరుమల,జూలై 31ఆంధ్ర ప్రగతి** రీల్స్ పిచ్చిలో కొందరు తిరుమల పవిత్రతకు భంగం కలిగిస్తున్నారు. అలాగే స్వామికి అపచారం చేస్తున్నారు. దీనిపై టిటిడి తీవ్రంగా స్పందించింది. ఇలాంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. తిరుమల శ్రీవారి ఆలయం ముందు, మాడ వీధుల్లో కొంతమంది వెకిలి చేష్టలు, డ్యాన్స్‌లతో సోషల్ మీడియా రీల్స్ చేస్తుండటంపై తిరుమల తిరుపతి దేవస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి వీడియోలు చిత్రీకరించేవారిని తితిదే విజిలెన్స్ సిబ్బంది గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించింది. భక్తుల మనోభావాలను దెబ్బతీసే ఈ తరహా చర్యలు ఆధ్యాత్మిక వాతావరణానికి విఘాతం కలిగిస్తున్నాయని తితిదే పేర్కొంది. పవిత్రమైన క్షేత్రంలో ఇలాంటి అభ్యంతరకర, అసభ్యకర చర్యలు అనుచితమని.. ఇక్కడ కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం కావాలని సూచించింది. తిరుమల క్షేత్రం భక్తి, ఆరాధనలకు నిలయమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని పేర్కొంది. శ్రీవారి దర్శనార్థం వచ్చే లక్షలాది మంది భక్తుల మనోభావాల పట్ల గౌరవం చూపడం ప్రతి ఒక్కరి బాధ్యత అని.. క్షేత్ర పవిత్రతకు భంగం కలిగేలా వ్యవహరించే వ్యక్తులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపడతామని తితిదే తెలిపింది.

---------

# సిగాచి ప్రమాదంపై హైకోర్టులో పిల్

## ప్రభుత్వానికి నోటీసులు జారీ

**హైదరాబాద్,జూలై 31ఆంధ్ర ప్రగతి** సంగారెడ్డి సిగాచి పరిశ్రమ ప్రమాదంపై హైకోర్టులో పిల్ దాఖలైంది. సిగాచి పరిశ్రమ ప్రమాదంపై ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. సిగాచిపై న్యాయవాది కె.బాబూరావు పిల్ దాఖలు చేశారు. పరిశ్రమలో భద్రతా చర్యలు తీసుకోలేదని పిటిషనర్ పేర్కొన్నారు. పేలుడు ఘటనలో ఇంకా 8 మంది ఆచూకీ దొరకలేదని హైకోర్టుకు తెలియజేశారు. బాధితులకు ప్రకటించిన పరిహారం ప్రభుత్వం ఇంకా చెల్లించలేదని, సిగాచి పరిశ్రమ యజమానిని ఇప్పటివరకు అరెస్టు చేయలేదని.. ప్రమాదంపై ఏర్పాటు- చేసిన కమిటీ- నివేదిక బయటపెట్టాలని పిటిషనర్ కోరారు.ఇదిలా ఉండగా.. ఫ్యాక్టరీలలో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. ఇకపై అన్ని జిల్లాల్లో కెమికల్, ఫార్మా, హై-రిస్క్ పరిశ్రమలన్నింటికీ చెక్ లిస్ట్‌ను ప్రకటిస్తామన్నారు. నిబంధనలను ఉల్లంఘించే కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సిగాచి ఫ్యాక్టరీ ఘటనలో ఫ్యాక్టరీల ఇన్‌స్పెక్టర్ ఇచ్చిన సాధారణ సూచనలను పాటించి ఉంటే, కంపెనీకి రూ. 20 నుంచి రూ. 25 లక్షలకు మించి ఖర్చు అయ్యేది కాదన్నారు. ఇప్పుడు ప్రమాదం జరగడం వల్ల రూ. 50 కోట్ల పరిహారం చెల్లించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.

# జగన్ ఓ అవినీతి శాస్త్రవేత్త: మాణిగం ఠాకూర్

**అమరావతి,జూలై 31ఆంధ్ర ప్రగతి**
మాజీ సీఎం, వైకాపా అధినేత జగన్ ఓ అవినీతి శాస్త్రవేత్త అని ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జి మాణికం ఠాగూర్ వ్యాఖ్యానించారు. మద్యం ముడుపుల కేసులో రూ.11 కోట్లు దొరకటంపై ఆయన స్పందించారు. 'తొలి విడతలో రూ.11 కోట్ల మద్యం ముడుపులు పట్టు-బడ్డాయి. జగన్ చేసిన దోపిడీ నగదు ప్రస్తుతం పోలీసుల కస్టడీలో



ఉంది. మొత్తం రూ. 3,500 కోట్ల స్కామ్ జరిగింది. మద్యం ముడుపులతోనే సినిమాలు, ఆస్పత్రులు నిర్మించారు. ఆ డబ్బుతోనే షెల్ కంపెనీలు ఏర్పాటు- చేశారు. ఈ కుంభకోణంలో మనీలాండరింగ్ జరిగింది. జగన్ పరిపాలన చేయలేదు.. అవినీతి ముఠాను నడిపారని విమర్శలు గుప్పించారు.

------------------

# మద్యం కేసులో దొరికిన డబ్బు డిపాజిట్

## సిట్‌ను ఆదేశించిన ఎసిబి కోర్టు



**విజయవాడ,జూలై 31ఆంధ్ర ప్రగతి** మద్యం కుంభకోణం కేసులో నగదు సీజ్ వ్యవహారంపై ఏసీబీ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సీజ్ చేసిన ఈ నగదు మొత్తాన్ని బ్యాంక్‌లో డిపాజిట్ చేయాలని సిట్‌ను ఏసీబీ కోర్టు గురువారం ఆదేశించింది. విజయవాడ ఎస్‌బీఐ మాచవరం శాఖలో ఈ నగదునంతా డిపాజిట్ చేయాలని జారీ చేసిన ఆదేశాల్లో కోర్టు స్పష్టం చేసింది. బుధవారం హైదరాబాద్ శంషాబాద్‌లోని కాచారంలో రూ. 11 కోట్ల నగదును సీజ్ చేసినట్లు- కోర్టులో సిట్ అధికారులు మెమో దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో ఏసీబీ కోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ఏసీబీ కోర్టు ఆదేశాలతో మరికొద్దిసేపట్లో సిట్ కార్యాలయం నుంచి రూ. 11 కోట్ల నగదును తరలించి మాచవరం ఎస్‌బీఐ బ్రాంచ్‌లో సిట్ అధికారులు డిపాజిట్ చేయనున్నారు.
మద్యం కుంభకోణం కేసులో ఇప్పటికే పలువురిని సిట్ అధికారులు విచారించారు. ఆ క్రమంలో వరుణ్‌ను విచారించారు. అతడు చెప్పిన ఆధారాలతో బుధవారం హైదరాబాద్‌లోని శంషాబాద్ కాచారంలో ఒక ఇంట్లో రూ.11 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆ నగదును ఏపీలోని సిట్ కార్యాలయానికి తరలించారు. అందుకు సంబంధించిన నివేదికను ఏసీబీ కోర్టుకు సిట్ అధికారులు ఈ రోజు సమర్పించారు. ఈ నేపథ్యంలో కోర్టు పైవిధంగా ఆదేశించింది.

# వైభవ్ సూర్యవంశీకి బిగ్ ఛాన్స్..

## ఆస్ట్రేలియాతో సిరీస్‌కు ఎంపిక..




ఆస్ట్రేలియా పర్యటన కోసం బుధవారం నాడు భారత అండర్-19 జట్టును ప్రకటించింది. ఇంగ్లాండ్ పర్యటనలో అద్భుత ప్రదర్శన చేసిన టీనేజ్ సంచలనం వైభవ్ సూర్యవంశీని సెలక్టర్లు ఆస్ట్రేలియా పర్యటనకు కూడా ఎంపిక చేశారు. ఈ పర్యటన యువ ఆటగాళ్లకు తమ ప్రతిభను చాటేందుకు గొప్ప అవకాశంగా చెప్పవచ్చు. సీఎక్కే తరఫున అరంగేట్రం చేసిన యువ బ్యాటర్ ఆయుష్ మాత్రే కెప్టెన్సీలో బీసీసీఐ 17 మంది ఆటగాళ్లను ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపిక చేసింది. 5 మంది స్టాండ్‌బై ప్లేయర్ల జాబితాను కూడా సెలక్షన్ ప్యానెల్ ప్రకటించింది. సెప్టెంబర్‌లో జరగనున్న ఆస్ట్రేలియా పర్యటనలో భారత అండర్-19 జట్టు, ఆస్ట్రేలియా అండర్-19 టీంతో 3 వన్డేలు, 2 మల్టీ డే మ్యాచ్‌లు ఆడేలా షెడ్యూల్ చేశారు. మల్టీ డే మ్యాచ్ 4 రోజులపాటు జరుగుతుంది. సెప్టెంబర్ 21న మొదటి మ్యాచ్ జరగనుంది. ఈ పర్యటనలో చివరి మల్టీ డే మ్యాచ్ అక్టోబర్ 7 నుంచి అక్టోబర్ 10 వరకు జరుగుతుంది. %ూా%లో అరంగేట్రంలోనే అద్భుత ప్రదర్శన చేసిన 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీని ఇంగ్లాండ్ పర్యటనకు సెలక్ట్ చేయగా.. చారిత్రాత్మక ప్రదర్శన చేసి అనేక రికార్డులు తన పేరిట లిఖించుకున్నాడు. ఆస్ట్రేలియా పర్యటనలో భారత అండర్ 19 జట్టుకు ఆయుష్ మాత్రే సారథిగా వ్యవహరించనున్నాడు. వైభవ్ సూర్యవంశీ ఇప్పటివరకు 5 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లలో 100 పరుగులు, 6 లిస్ట్ %ూా% మ్యాచ్‌లలో 132 రన్స్, 8 %ు%20లలో 265 పరుగులు సాధించాడు. ఇంగ్లాండ్ అండర్-19 జట్టుతో ఆడిన 7 మ్యాచ్‌లు (5 వన్డేలు, 2 టెస్టులు)లో వైభవ్ సూర్యవంశీ మొత్తం 445 పరుగులు చేశాడు. ఇందులో 143 పరుగుల చారిత్రాత్మక శతక ఇన్నింగ్స్ కూడా ఉంది. వైభవ్ కేవలం 78 బంతుల్లోనే ఆ ఘనత సాధించాడు. ఈ ఇన్నింగ్స్‌లో వైభవ్ 10 సిక్సర్లు, 13 ఫోర్లు బాదడం విశేషం.

# పంత్ రికవర్ కావడానికి కనీసం 6 వారాల సమయం పట్టొచ్చు



పంత్ రీహ్యాబిలిటేషన్ ప్రాసెస్ మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. 'నేను కోలుకోవాలని అభిమానుల నుంచి వస్తున్న విషెస్‌లు, వారు చూపిస్తున్న ప్రేమను అభినందిస్తున్నా. మీ దీవెనలే నాకు కొండంత బలాన్ని అందించి, నాలో ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తాయి. క్రమంగా నా కాలి గాయాన్ని నయం చేసుకునే పనిలో పడ్డాను. ఫ్రాక్చర్ పూర్తిగా నయం కాగానే రీహ్యాబిలిటేషన్ మొదలు పెడతాను. ఓపికగా ఉంటూ రొటీన్‌లను పాలో అవుతూ గాయం నుంచి కోలుకోవడానికి నా శాయశక్తులా ప్రయత్నిస్తున్నాను. దేశానికి ఆడటమనేది నా జీవితంలోనే గర్వకారణమైన సందర్భం. నేనెంతో ప్రేమించే ఆటను ఆడేందుకు వేచిచూడలేకపోతున్నాను' అని పంత్ నోట్ షేర్ చేశాడు. సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ స్టార్ట్ కానుంది. అప్పటి వరకు ఫిట్‌నెస్ సాధించాలనే పట్టుదలతో పంత్ ఉన్నాడు. అతడు రికవర్ కావడానికి నెలన్నర సమయం పట్టినా, ఆలోగా కోలుకుంటే టీ20 ఫార్మాట్‌లో జరిగే ఆసియా కప్‌కి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. అందులోనూ ఆసియా కప్‌లో పాకిస్తాన్‌తో మ్యాచ్‌లు ఉన్నాయి. ఈ హైవోల్టేజ్ మ్యాచ్‌ల్లో తన పవర్ చూపించాలనే పట్టుదల మీద పంత్ ఉన్నాడు. అయితే, ప్రస్తుత టీ20 జట్టులో పంత్ ఉండట్లేదు. అతడి ప్లేస్‌లో సంజు శాంసన్ వికెట్ కీపర్ బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు. కానీ సంజూ పెద్దగా సక్సెస్ అవ్వట్లేదు. దీంతో పంత్ తిరిగి టీ20 స్క్వాడ్‌లోకి వచ్చే అవకాశం ఉంది. పంత్ సంకల్పం గురించి కొత్తగా చెప్పడానికి ఏం లేదు. ఘోర ప్రమాదం నుంచి బయటపడి ఊహించని విధంగా రీఎంట్రీ ఇచ్చాడు. ఏ ఫార్మాట్‌లో ఆడినా రికార్డులు బ్రేక్ చేస్తున్నాడు. ఇంగ్లాండ్‌తో నాలుగో టెస్టులో 37 పరుగుల వద్ద రివర్స్ స్వీప్ ఆడబోయి కాలికి గాయం చేసుకున్నాడు. గాయం పెద్దదైనా రెండో రోజు టీమ్ అవసరాల కోసం కుంటుకుంటూనే క్రీజులోకి వచ్చాడు. హాఫ్ సెంచరీ పూర్తి చేసి టీమిండియా స్కోర్ బోర్డ్‌ని 350 పరుగులు దాటించాడు. ఈ టెస్టుని డ్రాగా ముగించడంలో పంత్ చేసిన పరుగులు కూడా కీలకంగా మారాయి. అవసరమైతే, రెండో ఇన్నింగ్స్‌లో కూడా పంత్ బ్యాటింగ్‌కి వచ్చేవాడేనని క్రికెట్ మాజీలు చెబుతున్నారు. మూడో టెస్టులో వికెట్ కీపింగ్ చేస్తుండగా పంత్ ఎడమచేతి బొటనవేలికి గాయమైంది. దీంతో ధ్రువ్ జురెల్ (%ఇష్ప్రతీబజ జీబతీవశ్రీ%) వికెట్ కీపింగ్ చేశాడు. నాలుగో టెస్టులోనూ అతడే కీపర్‌గా ఉన్నాడు. ఇప్పుడు ఇంగ్లాండ్ టూర్ నుంచి పంత్ ఔట్ కావడంతో ఐదో టెస్టులో ధ్రువ్ జురెల్ జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. ఇండియా వర్సెస్ ఇంగ్లాండ్ చివరి టెస్టు జులై 31 నుంచి లండన్‌లోని ఓవల్ స్టేడియంలో ప్రారంభం కానుంది.




## ఆస్ట్రేలియా పర్యటనకు భారత అండర్-19 జట్టు

ఆయుష్ మాత్రే (కెప్టెన్), విహాన్ మల్హోత్రా (వైస్ కెప్టెన్), వేదాంత్ త్రివేది, వైభవ్ సూర్యవంశీ, అభిజ్ఞాన్ కుండు (వికెట్ కీపర్), హర్వంశ్ సింగ్ (వికెట్ కీపర్), డి. దీపేష్, నమన్ పుష్పక్, రాహుల్ కుమార్, హెనిల్ పటేల్, కిషన్ కుమార్, కనిష్క్ చౌహాన్, %=ా% అంబరీష్, అన్మోల్జీత్ సింగ్, ఖిలాన్ పటేల్, అమన్ చౌహాన్, ఉధవ్ మోహన్.

# మర్చండ్ ప్రపంచ రికార్డు

## స్విమ్మింగ్ వరల్డ్ చాంపియన్‌షిప్



సింగపూర్: ఒలింపిక్ చాంపియన్, ఫ్రెంచ్ స్విమ్మర్ లియోన్ మర్చండ్ ప్రపంచ స్విమ్మింగ్ చాంపియన్‌షిపలోనూ తనకు తిరుగులేదని చాటాడు. 200 మీటర్ల వ్యక్తిగత మెడ్లే ఈవెంట్‌లో మర్చండ్ ఒక నిమిషం 52.61 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకొని సరికొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. ఈ క్రమంలో 2011లో అమెరికా స్విమ్మర్ ర్యాన్ లోచెట్ నమోదుచేసిన ఒక నిమిషం 54 సెకన్ల ప్రపంచ రికార్డును మర్చండ్ బద్దలుకొట్టాడు. గతేడాది పారిస్ ఒలింపిక్స్‌లో నాలుగు స్వర్ణ పతకాలు కొల్లగొట్టిన 23 ఏళ్ల మర్చండ్.. ఇంకా 400 మీటర్ల వ్యక్తిగత మెడ్లేతో పాటు రిలే ఈవెంట్‌లో పోటీపడాల్సి ఉంది.




# ప్రో కబడ్డీ లీగ్ కు రంగం సిద్ధం

ప్రో కబడ్డీ లీగ్ 12వ సీజన్ ఘనంగా ప్రారంభమయ్యేందుకు రంగం సిద్ధమైంది. ఈసారి నాలుగు వేదికల్లో టోర్నీని నిర్వహించేందుకు ప్లాన్ రెడీ చేశారు నిర్వాహకులు. ఆగస్టు 29 నుంచి ప్రారంభం కానున్న ఈ లీగ్‌లో వైజాగ్, జైపూర్, చెన్నై, ఢిల్లీ అంతటా 12 జట్లు ట్రోఫీ కోసం తలపడతాయి. ఈ టోర్నమెంట్ ఆగస్టు 29న వైజాగ్‌లోని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభం కానుంది. ఆరంభ మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్, తమిళ్ తలైవాస్ మధ్య మ్యాచ్ జరగనుంది. అదే రోజు రెండో మ్యాచ్‌లో బెంగళూరు బుల్స్, పుణేరి పల్టన్స్ తలపడనున్నాయి. అయితే ఈ మ్యాచ్‌లకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రో కబడ్డీ లీగ్ నిర్వాహకులు విడుదల చేశారు. దాదాపుగా ఏడేళ్ల తర్వాత వైజాగ్ వేదికగా కబ్బడ్డీ మ్యాచ్‌లు జరగనున్నాయి. దీంతో కబ్బడ్డీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే హోమ్ టీమ్ అయిన తెలుగు టైటాన్స్ 2018లో చివరిసారిగా ఆరోస్థానాన్ని చేరినా.. ఆ తర్వాత జరిగిన అన్ని సీజన్లలో టేబుల్‌ల్లో అట్టడుగుకే పరిమితమైంది. ఈసారైనా బలంగా సత్తా చాటాలని తెలుగు టైటాన్స్ జట్టు ప్రణాళికలు రచిస్తుంది. వైజాగ్‌లో మ్యాచ్‌లు ముగిసిన తర్వాత రెండో భాగం జైపూర్ లోని ఇండోర్ హాల్‌లో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. మూడో దఫా చెన్నై.. చివరిగా ప్లేఆఫ్ మ్యాచ్‌లు ఢిల్లీ వేదికగా జరగనున్నాయి. ప్రస్తుతం లీగ్ షెడ్యూల్ విడుదల చేసిన ప్రో కబ్బడ్డీ లీగ్ నిర్వాహకులు.. ప్లే ఆఫ్స్ షెడ్యూల్‌ను త్వరలోనే రిలీజ్ చేయనున్నారు. ఈ ప్రో కబ్బడ్డీ సీజన్ 12 ను స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్ లేదా జియో హాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు

# శుభ్‌మన్ గిల్ అద్భుత రికార్డు.. ఐదో టెస్ట్ మ్యాచ్‌కు వర్షం అడ్డంకి..




%లండన్‌లోని ఓవల్ మైదానంలో జరుగుతున్న చివరి టెస్ట్ మ్యాచ్‌కు వరుణుడు అడ్డంకిగా నిలిచాడు ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా ఓవల్ మైదానంలో చివరి టెస్ట్ మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో భారత్ గెలిస్తేనే 2-2తో టీమిండియా సిరీస్‌ను డ్రా చేయగలుగుతుంది. ఈ సిరీస్‌లో ఒక్కసారి కూడా టాస్ గెలవని సాంప్రదాయాన్ని టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కొనసాగించాడు. తాజా మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లండ్ కెప్టెన్ ఓలీ పోప్ బౌలింగ్ ఎంచుకున్నాడు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (2) మరోసారి నిరాశపరిచాడు. ఆట్కిన్సన్ వేసిన నాలుగో ఓవర్ తొలి బంతికి అవుటయ్యాడు. అనంతరం క్రిస్ వోక్స్ మరో షాకిచ్చాడు. ఫామ్‌లో ఉన్న కేఎల్ రాహుల్ (14)ను అవుట్ చేశాడు. ఆ తర్వాత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (15 నాటౌట్), సాయి సుదర్శన్ (25 నాటౌట్) మరో వికెట్ పడకుండా అడ్డుకున్నారు. లంచ్ సమయానికి 72/2తో టీమిండియా నిలిచింది. లంచ్ బ్రేక్ సమయంలో వర్షం మొదలు కావడంతో మ్యాచ్ తిరిగి ప్రారంభం కాలేదు. ప్రస్తుతం వర్షం తగ్గుముఖం పట్టడంతో సిబ్బంది మైదానాన్ని సిద్ధం చేస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం 7:30 గంటలకు మ్యాచ్ తిరిగి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. కాగా, టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మరో అద్భుతమైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఒక టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత కెప్టెన్‌గా నిలిచాడు. ఇంతకు ముందు సునీల్ గవాస్కర్ 1979లో వెస్టిండీస్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో 732 పరుగులు చేశాడు. తాజా సిరీస్‌లో శుభ్‌మన్ గిల్ (737ి) పరుగులు చేసి గవాస్కర్‌ను దాటేశాడు.

# ఒలింపిక్స్ 2028- క్రికెట్ పోటీల నుంచి పాకిస్థాన్, న్యూజిలాండ్ ఔట్!



2028 లాస్ ఏంజిలెస్‌లో జరగనున్న ఒలింపిక్ క్రీడల్లో పాకిస్థాన్‌కు గట్టి షాక్ తగిలే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. దాదాపు 128 సంవత్సరాల తర్వాత విశ్వక్రీడల్లో క్రికెట్ తిరిగి వచ్చింది. ఈ పోటీల్లో పాల్గొని గోల్డ్ మెడల్ పట్టేయాలని భారత్ సహా అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్ ఆడే పలు టాప్ దేశాలు ఆశిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే పాకిస్థాన్, న్యూజిలాండ్‌కు భారీ షాక్ తగిలే ఛాన్స్ ఉంది. ఈ రెండు జట్లు 2028 ఒలిపింక్స్‌కు అర్హత సాధించవు అని ప్రచారం సాగుతోంది. అయితే విశ్వక్రీడల్లో పురుష, మహిళల క్రికెట్ జట్ల పోటీలు ఉండనున్నాయి. ఆరు చొప్పున జట్లు టీ20 ఫార్మాట్‌లో పోటీ పడుతాయని ఒలింపిక్స్ కమిటీ ఇప్పటికే ప్రకటన చేసింది. అయితే పోటీలో పాల్గొనే ఆ ఆరు జట్లు ఏవో మాత్రం అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ అధికారికంగా ఇప్పటిదాకా ప్రకటించలేదు. అలాగే 2028లో ఒలింపిక్స్‌కు క్వాలిఫికేషన్ ప్రక్రియను కూడా ఇంకా నిర్ణయించలేదు. దీంతో 128 ఏళ్ల తర్వాత క్రికెట్ వచ్చేసిందని సంతోషించినా, ఏయే జట్లు అర్హత సాధిస్తాయోనని స్పష్టత లేక అభిమానులు గందరగోళానికి గురవుతున్నారు. తాజాగా సింగపూర్ వేదికగా %×జజ% వార్షిక సమావేశం జరిగింది. ఇందులో ఒలింపిక్స్‌కు అర్హత ప్రక్రియను ఖరారు చేసినట్లు అంతర్జాతీయ మీడియా నివేదికలు వెల్లడించాయి. ఆ నివేదిక ప్రకారం న్యూజిలాండ్, పాకిస్థాన్, శ్రీలంక జట్లు పురుషుల విభాగంలో పాల్గొనే అవకాశం లేనట్లు సమాచారం. ఈ పోటీల ఎంపికకు ఐసీసీ ప్రాంతీయత అర్హత విధానాన్ని అవలంభించాలని భివిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ లెక్కన ఆసియా, ఓషియానియా, యూరప్, ఆఫ్రికా, అమెరికా ఇలా ఐదు ఖండాల నుండి ఒక్కొక్క జట్టునే ఒలింపిక్స్‌లో ఉంచాలని ఐసీసీ ప్రతిపాదించిందట! ఈ ప్రక్రియ ప్రకారం ప్రస్తుత %ు%20 ర్యాంకింగ్ ఆధారంగా ఆసియా నుంచి భారత్, ఓషియానియా నుంచి ఆస్ట్రేలియా, యూరప్ నుంచి గ్రేట్ బ్రిటన్, ఆఫ్రికా నుంచి సౌతాఫ్రికా జట్లు ఆయా ఖండాలకు ప్రాతినిధ్యం వహిస్తాయి.

# ఆకట్టుకునేలా కింగ్డమ్ మూవీ

విజయ్ దేవరకొండ సినిమా వస్తుందంటే యువతలో అమితాసక్తి నెలకొంటుంది. వరుస సినిమాలు చేస్తున్నా, బాక్సాఫీస్ వద్ద మేజిక్ క్రియేట్ చేయడంలో తడబడుతున్నారు. ఈ నేపథ్యంలో గౌతమ్ తిన్ననూరితో కలిసి ఆయన చేసిన తాజా చిత్రం 'కింగ్డమ్' గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇక కథలోకి వెళితే...సూరి (విజయ్ దేవరకొండ) ఓ కానిస్టేబుల్. చిన్న వయసులోనే కుటుంబానికి దూరమైన తన అన్న శివ (సత్యదేవ్) జాడ కోసం వెతుకుతుంటాడు. ఆ ప్రయత్నంలో ఉండగానే పోలీస్ అధికారులకీ సూరికి మధ్య గొడవ జరుగుతుంది. అది తన పై అధికారుల వరకూ వెళు ్తుంది. అందుకు సంబంధించి విచారణ జరుగుతున్నప్పుడు ఊహించని రీతిలో సూరికి ఓ మిషన్ బాధ్యతల్ని అప్పజెబుతారు. సూరి వెతుకుతున్న తన అన్న శివ ఆచూకీ శ్రీలంక సమీపంలోని దివి అనే ఓ ద్వీపంలో ఉందని, గూఢచారిగా అక్కడ పనిచేయాలని చెబుతారు. తన అన్న కోసం ఎంత దూరమైనా వెళ్లడానికి సిద్ధమైన సూరి... పై అధికారి చెప్పినట్టే శ్రీలంకలో అడుగు పెడతాడు. అత్యంత ప్రమాదకరమైన స్మగ్లింగ్ కార్టెల్ అదుపాజ్ఞల్లో ఉన్న దివిలోకి సూరి ఎలా అడుగు పెట్టాడు?ఇంతకీ శివ ఆ దివికి ఎందుకు వెళ్లాడు? ఆ ద్వీపంలో ఉన్న తెగకీ, శివకీ సంబంధం ఏమిటి? అక్కడి తెగ 70ఏళ్లుగా ఎవరి రాకకోసం ఎదురు చూస్తూ ఉంటుంది? తన అన్నతో కలిసి సూరి తిరిగొచ్చాడా?అన్నది చిత్ర కథ. అన్నదమ్ముల చుట్టూ తిరిగే గ్యాంగ్‌స్టర్ డ్రామా ఇది. తెలుగులో ఇలాంటి కథలు కొత్తేమీ కాదు కానీ, మిగతావాటితో పోలిస్తే దీనిలో అన్నదమ్ముల బంధం, ద్వీపంలో చిక్కుకుపోయిన ఓ తెగ నేపథ్యమే 'కింగ్డమ్'ను భిన్నంగా నిలుపుతుంది. గ్యాంగ్‌స్టర్ కథలకి డ్రామా కీలకం. ఆ విషయంలో దర్శకుడు గౌతమ్ తిన్ననూరి




రచన బలమైన ప్రభావమే చూపిస్తుంది. డ్రామాతోపాటు కథా ప్రపంచంలో లీనం చేసే విజువల్స్, వాటికి మరింత బలాన్నిచ్చే సంగీతం, తెరపైన పాత్రలు తప్ప నటులే కనిపించని అభినయాలు... ఇలా అన్నీ ఉన్నా ఆ స్థాయిలో భావోద్వేగాలు బలంగా పండించలేకపోయారు. 1920ల నాటి నేపథ్యాన్ని తెరపై ఆవిష్కరిస్తూ కథని ఆసక్తికరంగా మొదలు పెట్టాడు దర్శకుడు. తొలి సన్నివేశంతోనే 'కింగ్డమ్' ప్రపంచంలో లీనమయ్యేలా చేశారు. ఆ తర్వాత కానిస్టేబుల్‌గా సూరి జీవితం, అన్న జాడ కోసం అతను చేసే ప్రయత్నాలు, ఆ తర్వాత మిషన్ బాధ్యతల్ని భుజాన వేసుకునే సన్నివేశాలతో సినిమా వేగంగానే పరుగులు పెడుతుంది. కథ శ్రీలంకకి మారాక జాఫ్నా జైలు నేపథ్యంతో పాటు, సూరి, శివ... తాము అన్నదమ్ములమనే విషయం ఇద్దరికీ ఎప్పుడు తెలుస్తుందనే అంశాలు ప్రేక్షకుల్లో ఆత్రుతని, ఆసక్తిని రేకెత్తిస్తాయి. అడుగడుగునా నాటకీయతతో సన్నివేశాల్ని మలిచినా, కథకు ప్రధానంగా అవసరమైన భావోద్వేగాల్ని ఆవిష్కరించలేకపోయారు. కథ నుంచి పక్కకు వెళ్లకుండా సన్నివేశాల్ని తీర్చిదిద్దడం సినిమాకు కలిసొచ్చింది. పతాక సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. 'కింగ్డమ్' ప్రపంచాన్ని ఆవిష్కరించడంలో నటీనటులు, సాంకేతిక బృందం పడిన శ్రమతో తెరపై స్పష్టంగా కనిపిస్తుంది. విజయ్ దేవరకొండలో ఎంత మంచి నటు-డు ఉన్నాడో మరోసారి రుజువు చేసే చిత్రమిది. సూరి పాత్రలో ఒదిగిపోయాడు. తెరపైన ఎక్కడా విజయ్ కనిపించలేదు. ఆరంభ సన్నివేశాలతో కలుపుకొంటే, తెరపైన మూడు కోణాల్లో కనిపిస్తారు. ప్రతి కోణంపైనా తనదైన ముద్రవేశారు. ముఖ్యంగా స్పై పాత్ర కోసం ఆయన మారిపోయిన విధానం, శ్రీలంక నేపథ్యంలో సాగే ఆ సన్నివేశాలపై బలమైన ప్రభావం చూపించారు. శివ పాత్రలో సత్యదేవ్ నటన మరో ప్రధాన ఆకర్షణ. ఈ ఇద్దరి తర్వాత సినిమాలో కనిపించే మరో కీలకమైన పాత్ర... మురుగన్. ఆ పాత్రలో మలయాళ నటుడు వెంకటేశ్ చాలా బాగా నటించారు. స్మగ్లింగ్ కార్టెల్‌ని నడిపే యువ నాయకుడిగా కనిపిస్తాడు. కథానాయిక భాగ్యశ్రీ బోర్సే పాత్రకి పెద్దగా ప్రాధాన్యం లేదు. సాంకేతికంగా.. సినిమా ఉన్నతంగా ఉంది. విజువల్స్ పరంగా ప్రతి ఫ్రేమ్ ఆకట్టుకుంటుంది. అనిరుధ్ నేపథ్య సంగీతం సినిమాకి ప్రధానబలం. మేకింగ్ విషయంలో దర్శకుడి ప్రతిభ అడుగడుగునా కనిపిస్తుంది. మొత్తంగా విజయ్ అభిమానులకు పండగలాంటి సినిమా అని చెప్పవచ్చు.



# వార్-2 నుంచి ఊపిరి ఊయలగా

బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్, అలాగే మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ ల కలయికలో.. దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కించిన, భారీ పాన్ ఇండియా యాక్షన్ చిత్రమే 'వార్ 2'. ఒక క్రేజీ మల్టీస్టారర్‌గా వస్తున్న ఈ మూవి కోసం ఎదురు చూస్తున్న ఫ్యాన్స్ కి ఫైనల్ గా మ్యూజికల్ ట్రీ-ట్ వచ్చేసింది. వార్ 2 నుంచి 'ఊపిరి ఊయలగా' అనే లవ్ సాంగ్ విడుదలైంది. ప్రస్తుతం ఈ సాంగ్ అభిమానుల్లో, యూత్‌లో మంచి క్రేజ్ సంపాదిస్తోంది. హృతిక్ రోషన్ – కియారా అద్వానీ కెమిస్ట్రీక్రి ఇందులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాఫ్ట్‌గా, ఎమోషన్‌తో నిండిన ఈ ప్రేమ గీతం ఓ ఊహించని టోన్‌ని పరిచయం చేస్తోంది. ఈ పాటకు తెలుగు లిరిక్స్‌ని రాసిన చంద్రబోస్ భావోద్వేగాన్ని అద్భుతంగా పలికించారు. శశ్వత్ సింగ్, నిఖితా గాంధీ వినిపించిన గాత్రం పాటకు మరింత ప్లస్ అయ్యింది. ఇక హృతిక్ ÷–టసైలిష్ లుక్, కియారా స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఈ వీడియో సాంగ్ విజువల్స్, ముఖ్యంగా ఇద్దరి మధ్య కెమిస్ట్రీ కూడా అదిరిపోయింది. ఈ పాట విడుదలతో ÷ఔఆ 2 మూవీపై ఉన్న బజ్ మళ్లీ పీక్స్‌కి చేరింది.



# హైదరాబాద్‌కు మరో మల్టీప్లెక్స్

హైదరాబాద్ నగరంలో సినిమా లవర్స్ కు సినిమాలపై ప్రేమ ఏ స్థాయిలో ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ప్రతి ఏరియాలో వినోదానికి కొత్త హంగులు అద్దుతూ, ప్రేక్షకులకు ఇంటర్నేషనల్ లెవెల్ అనుభూతి ఇచ్చే థియేటర్లు రెడీ అవుతూనే ఉన్నాయి. అలాంటి క్రమంలోనే ఇప్పుడు నాచారంలో ప్రారంభమైన యూకే సినీప్లెక్స్ అన్నింటికంటే ప్రత్యేకమైనదిగా నిలిచింది. సాధారణ మల్టీప్లెక్స్‌లకి భిన్నంగా, ఈ 4 స్క్రీన్ సినీప్లెక్స్ అనేది విశేషమైన లగ్జరీతో, కొత్తదనాన్ని అనుభూతి ఇచ్చేలా కనిపిస్తోంది. ప్రేక్షకులకు మరింత ప్రీమియం అనుభూతి కలిగించాలనే ఉద్దేశంతో, యూకే సినీప్లెక్స్ సినీప్లెక్స్ నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా రూపొందించారు. సీట్లు, రీక్లైనర్లు, కంఫర్ట్ సోఫాలు, హై ఎండ్ ఆట్మాస్ సౌండ్ మరియు లేజర్ ప్రొజెక్షన్ స్క్రీన్లు ఇవన్నీ ప్రేక్షకుడిని బయట ప్రపంచాన్ని మర్చిపోయేలా చేస్తాయి. ఒక్క సినిమా అనుభూతికే కాదు, ఫుడ్ లోనూ కొత్త రుచి ఇక్కడ కనిపిస్తుంది. లైవ్ కౌంటర్లలో వేడి వేడి పిజ్జాలు, రుచికరమైన శాండ్విచ్‌లు, డెజర్ట్లు అన్నీ అందుబాటులో ఉన్నాయి. సినీప్లెక్స్‌లో మాత్రమే కాకుండా, బయట ఫాయెర్‌లోనూ చాలా కొత్తదనం కనపడుతుంది. అక్కడే ఫ్యామిలీ, ఫ్రెండ్స్‌తో కూల్ టైమ్ స్పెండ్ చేయొచ్చు. ఇదంతా మొదలు కావడానికి మద్దతుగా నిలిచినవారు ఇండస్ట్రీలోని ప్రముఖులు. యూకే సినీప్లెక్స్‌ను హైదరాబాద్ సినీ వర్గాల్లో క్రేజీ నిర్మాతలు దిల్ రాజు, సునీల్ నారంగ్, భరత్ నారంగ్ లాంటి వారు ప్రారంభించారు.

# మయసభ ట్రైలర్.. రైజ్ ఆఫ్ ది టైటిన్స్..!

టాలీవుడ్ టాలెంటెడ్ ఫిల్మ్ మేకర్ దేవా కట్ట నుంచి వస్తున్న లేటెస్ట్ సినిమా మయసభ. ఈ సినిమాను డైరెక్ట్ ఓటీటీ రిలీజ్ చేస్తున్నారు. సోనీ లివ్ లో ఈ సినిమా ఆగష్టు 7 నుంచి స్ట్రీమింగ్ చేయనున్నారు. స్నేహితులుగా ఉన్న ఇద్దరు లీడర్స్ మధ్య మొదలైన రాజకీయ ఆట ఎలా మారింది అన్నదే ఈ మయసభ కథ. ఆది పినిశెట్టి, చైతన్య రావు లీడ్ రోల్స్ లో వస్తున్న ఈ సినిమా ట్రైలర్ లేటెస్ట్ గా రిలీజ్ చేశారు. మయసభ గట్టిగా సౌండ్ చేసేలా.. ఆమధ్య వచ్చిన టీజర్ తోనే మయసభ ఇదేదో గట్టిగా సౌండ్ చేసేలా ఉందనిపించింది. ఇక ఆ అంచనాలను ఇంకాస్త పెంచుతూ మయసభ ట్రైలర్ వచ్చింది. ఈ ట్రైలర్ చూస్తే ఇంకాస్త డీటైల్స్ ఇచ్చాడు డైరెక్టర్ దేవా కట్ట. ఇద్దరు స్నేహితులు రాజకీయ శత్రువులుగా ఎలా మారారు అన్న కథతో ఈ మయసభ సినిమా వస్తుంది. తెలుగుతో పాటు తమిళ్, కన్నడ, హిందీ భాషల్లో కూడా ఇది అందుబాటులోకి వస్తుంది. ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ కి మెగా మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ వచ్చాడు. దేవా కట్టతో రిపబ్లిక్ షూటింగ్ టైం విషయాలను పంచుకున్నారు తేజ్. దేవా కట్ట వర్కింగ్ స్టైల్ గురించి శ్రీకాంత్ అయ్యంగార్ ఐతే టార్చర్ గురించి చెప్పాడు. మయసభ ట్రైలర్ ఇంట్రెస్టింగ్ గా ఉంది. ఈ





మూవీని ఓటీటీ రిలీజ్ ఎందుకు చేస్తున్నారో కానీ థియేట్రికల్ స్టఫ్ ఉన్న స్టోరీగా ఉంది. రియల్ లీడర్స్ ని పోలి ఉన్నట్టుగా.. ఆది పినిశెట్టి, చైతన్య రావు ఇద్దరికీ మంచి పవర్ ఫుల్ రోల్స్ పడ్డాయి. దేవా కట్ట్ స్టోరీ టెల్లింగ్ గురించి తెలిసిందే. ప్రస్థానం సినిమా ఇప్పటికీ ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుంది. ఆ డైరెక్టర్ నుంచి వస్తున్న సినిమా కాబట్టి అంచనాలు బాగున్నాయి. ఈ సినిమా తెలుగు రాష్ట్రాల్లో ఇద్దరు రియల్ లీడర్స్ ని పోలి ఉన్నట్టుగా చెబుతున్నారు. ఐతే తప్పకుండా ఈ మూవీ సంథింగ్ స్పెషల్ గా ఉండబోతుందని అర్ధమవుతుంది. దేవా కట్ట నుంచి ఆఫ్టర్ గ్యాప్ వస్తున్న సినిమా కాబట్టి ఈ మూవీపై మంచి బజ్ ఉంది. పొలిటికల్ బ్యాక్ డ్రాప్ తో ఆయన చేసే సినిమాలు ప్రత్యేకంగా ఉంటాయి. సో మయసభ ఎలా ఉంటుందో చూడాలి.



# తనను తిట్టేవాళ్లపై అనసూయ బ్రహ్మాస్త్రం

అవును.. ట్రోలర్స్ పైకి యాంకర్ అనసూయ బ్రహ్మాస్త్రం విసిరారు. విమర్శకులపై ఇది ఎదురే లేని అస్త్రం. కోపం లేకుండా స్పష్టంగాఅంటూ సూటిగా గుండెల్లోకి దూసుకెళ్లే ఒక నోట్ రాసారు. ధైర్యంగా ఉంటే అది అగౌరవమా..? అభిరుచికి తగ్గ దుస్తులు ధరించడం తప్పు అవుతుందా? అని సూటిగా సుత్తి లేకుండా ప్రశ్నించారు. తన గురించి తన కట్టు, బొట్టు, దుస్తుల గురించి విమర్శించే వారిపై ఎలాంటి దూషణలకు దిగకుండా నింపాదిగా, పద్ధతిగా చెప్పాల్సినది చెప్పారు అనసూయ. తాజాగా ఇన్ స్టా మాధ్యమంగా అనసూయ రాసిన నోట్ బ్లాస్ట్ అయింది. తన దుస్తుల ఎంపిక విషయంలో, గ్లామర్ ఎలివేషన్ విషయంలో ప్రజలను తీర్పు చెప్పవద్దని కోరుతూ, తనను లక్ష్యంగా చేసుకునే బదులు తేడాలను ఎలా అంగీకరించాలో నేర్చుకోవాలని అనసూయ సూచించారు. %––%ఇటీవల మౌనంగా ఉంటున్నాను. కానీ దీనికి భిన్నంగా స్పష్టంగా, కోపం లేకుండా మాట్లాడాల్సి వస్తోంది%––% అని అన్నారు. సోషల్ మీడియా ఛానెల్‌లలో తిరుగుతున్న కొందరు మహిళా స్పీకర్లు తనను ప్రత్యేకంగా టార్గెట్ చేస్తున్నారని అన్నారు. వారెవరో నాకు తెలీకపోయినా నా వ్యక్తిగత విషయాలను స్వేచ్ఛగా మాట్లాడుతున్నారు. నేను ఒక స్త్రీని.. భార్యను.. ఇద్దరు పిల్లల తల్లిని. అయినా నేను నా వ్యక్తిగత అభిరుచికి తగ్గ దుస్తులనే ధరిస్తాను. గ్లామర్ – స్టైల్ –ఆత్మవిశ్వాసం ఎల్లపుడూ నా ఐడెంటిటీని ప్రతిబింబిస్తాయి. ఇది తల్లిగా ఉండటానికి సరిపడదని కొందరు నమ్ముతారు. అయినా ఇది నా ప్రశ్న... తల్లి కావడం అంటే మన నిజమైన స్వభావాన్ని వదులుకోవడమా? నా కుటుంబం – నా భర్త– పిల్లలు.. నేను ఎలా ఉన్నా ప్రేమిస్తారు. వారు నాపై తీర్పు చెప్పరు.. నాకు మద్దతు ఇస్తారు. ఇది చాలా ముఖ్యం. కొందరు ఈ స్థాయిలో బహిరంగంగా ఉండటానికి అలవాటు పడకపోవచ్చు.. అయినా ఎవరి ఎంపికను కూడా తప్పు పట్టవద్దు అని సూచించారు. తన కుమారులు తనను నమ్మకంగా, దయగా, గౌరవంగా, సిగ్గు పడాల్సిన అవసరం లేని మహిళగా చూస్తున్నారని అనసూయ పేర్కొన్నారు.

# మనమే కొట్టినాం :రష్మిక ట్వీట్




విజయ్ దేవరకొండ నటించిన తాజా చిత్రం 'కింగ్‌డమ్' విడుదలై, అద్భుతమైన స్పందనను అందుకుంటోంది. అభిమానులూ, ఇండస్ట్రీ వాళ్లు సోషల్ మీడియాలో హర్షధ్వానాలు చేస్తున్న వేళ, ఓ ఎమోషనల్ ట్వీట్ అందరినీ ఆకట్టుకుంటోంది. తాజాగా నేషనల్ క్రాష్ రష్మిక మందన్న 'నీకూ, నిన్ను ప్రేమించే ప్రతి ఒక్కరికి ఇది ఎంత ముఖ్యమో నాకు తెలుసు విజయ్.. మనమే కొట్టినాం కింగ్‌డమ్. అని ట్వీట్ చేసింది. ఈ మాటల వెనుక ఉన్న భావం సూటిగా హృదయాలను తాకుతుంది. విజయ్ దేవరకొండ ఎంతగా కష్టపడ్డాడో, ఈ సినిమా మీద ఆయనకు ఎంత నమ్మకంతో ఉన్నారో – అన్ని ఈ టీ–÷–వట్ లో స్పష్టంగా కనపడుతున్నాయి. ముఖ్యంగా 'మనమే కొట్టినాం' అన్న మాటలో గర్వం, భావోద్వేగం రెండూ సమపాళ్లలో ఉన్నాయి. తాజాగా ఈ ట్వీట్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతుంది. ఇక కింగ్‌డమ్ చిత్రం ప్రస్తుతానికి పాజిటివ్ టాక్‌తో దూసుకెళ్తోంది. విజయ్ కొత్తగా ఎంచుకున్న కథ, గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం, టె–క్నికల్ టీమ్ చూసినవాళ్లంతా సినిమా బ్లాక్ బస్టర్ అని చెబుతున్నారు. ఈ తరహా మద్దతు, ప్రేమ విజయ్ దేవరకొండకు మరో స్థాయిలో నిలిచేలా చేస్తోంది.